


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 17, జులై 2024 | 16 పేజీలు







## హుజురాబాద్‌లో ఘోర అగ్ని ప్రమాదం

- బుగ్గిపాలైన 35 షాపులు.. రూ. 50 లక్షల ఆస్తినష్టం
- బాధితులను ఆదుకుంటాం.. ఎమ్మెల్యే కౌశిక్, కాంగ్రెస్ నేత ప్రణవ్, బిజెపి నేత గంగాడి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: హుజురాబాద్ పట్టణ నడిబొడ్డున స్థానిక అంబేద్కర్ చౌక్‌కు 200గజాల దూరంలో ఉన్న చిరువ్యాపారుల దుకాణాల సముదాయానికి సోమవారం రాత్రి 11.30 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా విద్యుత్ షాక్ సర్క్యూట్ వల్లనో.. ఇతర ప్రమాదం వల్లనో.. ఒక్కసారిగా మంటలు చేలరేగడంతో పండ్ల దుకాణాలు, పూల దుకాణాలు, టైర్ల దుకాణాలు, విద్యుత్ మోటర్ రిపేర్ల దుకాణాలు, రెండు బట్టల దుకాణాలు, చిరుధాన్యాలు అమ్మే దుకాణాలు 35కు పైగా కాలి బుగ్గిపోయాయి. ఫైరింజన్ వచ్చే సరికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది.

2 లో..

## నేడు తొలి ఏకాదశి



జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : జిల్లా వ్యాప్తంగా బుధవారం తొలి ఏకాదశి పర్వదినాన్ని ఘనంగా జరుపుకోనున్నారు. ఆషాడమాసంలో పౌర్ణమి ముందు వచ్చే ఏకాదశిని తొలి ఏకాదశి అంటారు.

2లో...























# హుజూరాబాద్‌లో ఘోర అగ్ని ప్రమాదం





మొదటి పేజి తరువాయి...

ఒక్కసారిగా అగ్నిప్రమాదం సంఘటన హుజూరాబాద్ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అనేక ప్రాంతంలో దావనంలా వ్యాపించింది. జరిగిన సంఘటనపై మంగళవారం స్థానిక ఏసిపి సిహెచ్ శ్రీనివాస్‌జీ, సిఐ రమేష్, ఆర్డివో రమేష్, తహసిల్దార్ విజయ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో విచారణ ప్రారంభించారు. ఉదయం హుజూరాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గందె రాదిక శ్రీనివాస్, మాజీ ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండి శ్రీనివాస్‌లు అగ్ని ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదంలో నష్టపోయిన బాధితులను హక్కున చేర్చుకుని, వారిని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రమాదం జరిగిన తీరుపై అధికారులు న్యాయ విచారణ జరుపుతున్నారని, బాధితులను ఆదుకోవడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, నష్టపోయిన షాపుల యాజమాన్యాలకు ఒక్కొక్కరికి తన వంతుగా 10వేల రూపాయల చొప్పున ఆర్థికంగా సహాకారం అందిస్తానని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి బాధితులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం నష్టపోయిన ఒక్కొక్క షాపుకు లక్ష రూపాయల చొప్పున ఆర్థికంగా ఆదుకోవాలని, షాపుల పున: నిర్మాణానికి వారి బాసటగా నిలవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. సంఘటన స్థలానికి హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబు హుటాహుటిన హైద్రాబాద్ నుండి వచ్చి, సంఘటన స్థలాన్ని సందరి ్శంచారు. అగ్నిలో అహుతైన దుకాణాల సముదాయాలను చూసి, ప్రణవ్‌బాబు ఆవేదన వ్యక్తం చేసారు. రెక్కాడితేగానీ, డొక్కాడని చిరువ్యాపారులకు జరిగిన నష్టాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, జిల్లా మం త్రి పొన్నం ప్రభాకర్‌ల దృష్టికి తీసుకెళ్తానని, ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని, ఎవరు అధైర్యపడద్దని బాధితులకు భరోసా ఇచ్చారు. ప్రభుత్వ పరంగా బాధితులకు శాశ్వత చిరువ్యాపారాలు చేసుకునే దుకాణాల సముదాయాన్ని నిర్మిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రమాదం జరిగిన సంఘటనకు భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు సంఘటన స్థలాన్ని పరిశీలించి, బాధితులను ప్రభుత్వ పరంగా ఆదుకునేలా చూస్తానని వారికి భరోసా కల్పించారు. ఈ ప్రమాద స్థలానికి మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు కె లావణ్య, తిరుమల్‌రెడ్డి, సృజన, తాళ్లపెల్లి శ్రీనివాస్, వడ్లూరి వాసు, ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, శంకర్‌లతో పాటు పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు చేరుకుని, బాధితులకు బాసటగా నిలిచారు.

**సుమారు 50లక్షల ఆస్తినష్టం...** హుజూరాబాద్‌లో జరిగిన చిరువ్యాపారుల దుకాణాల దగ్ధం సంఘటనలో సుమారు 50లక్షల ఆస్తినష్టం జరిగినట్లు నష్టపోయిన బాధితులు, అంచనాలు వేస్తున్న అధికార యంత్రాంగం పేర్కొంటున్నారు. సంవత్సరాల తరబడి, హుజూరాబాద్ పాపారావు బొందగా పిలువబడే ఈ ప్రధాన కూడలీ పక్కనుండే 24గంటలు జాతీయ రహదారి ఉండడం, వాహనాలు వస్తుపోతూ ఉండడం జరుగుతూ ఉంటుంది. అప్పటికే పట్టణంలో బోరున వర్షం కురుస్తున్న సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడం, పలు అనుమనాలకు తావు ఇస్తున్నది. నష్టపోయిన వారిని ఆదుకోవాలని పలు రాజకీయ పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.

**ప్రమాదమా...? ఎవరి ప్రమేయమైన ఉందా...?**

సంవత్సరాల తరబడి.. చిరువ్యాపారాలు చేసుకుంటూ, పొట్టపోసుకుంటున్న వ్యాపారులకు ఏనాడు, మండు వేసవిలో సైతం, చిన్న అగ్ని ప్రమాదాలు జరిగిన సంఘటనలు హుజూరాబాద్ చరిత్రలో లేవు. అలాంటిది.. సోమవారం సాయ ంత్రం నుండే ఎడతెరపి లేకుండా ఓ మోస్తారు వర్షం బోరున కురుస్తుండగానే, దుకాణంలా సముదాయంలో అగ్ని జ్వాలాలు ఎగిసిపడడం పలు అనుమానాలకు తావిస్తున్నదని, పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ సర్క్యూట్ జరిగిందా..? లేక గిట్టని వారు ఎవరైన ఈ దుర్మార్గానికి ఒడిగట్టారా..? అన్న సందేహాలు హుజూరాబాద్ పట్టణప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుంటే వర్షం కురుస్తున్నప్పుడు నెమ్మది.. నెమ్మదిగా పొగచూరుతూ మంటలు లేస్తాయి.. ఒక్కసారిగా బోరున కురుస్తున్న వర్షంలో అగ్ని జ్వాలాలు ఎగిసిపడుతున్నాయి అంటే.. పెట్రోల్ పోసిన మంటలే.. ఆ విధంగా ఉంటాయని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు...? ప్రమాదం జరిగిన సంఘటనపై జోరుగా ఎగిసిపడిన మంటలపై అధికారులు సూక్ష్మ పరిశీలన చేస్తేగానీ, నిజానిజాలు బయట పడుతాయని పట్టణ ప్రజలు వాపోతున్నారు.





# ఇన్స్పైర్ అవార్డ్సు మానక్ గోడ పత్రిక ఆవిష్కరణ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పాఠశాల స్థాయి విద్యార్థుల మేదస్సు పదును పెట్టడానికి వారిలోని వినూత్న ఆలోచనలు బహిర్గతం చేసి నూతన ఆవిష్కరణలు కనిపెట్టడానికి సమాజంలో అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలకు పరిష్కార మార్గాలు రావడానికి ఇన్స్పైర్ అవార్డ్సు మానక్ ఒక వేదికగా పనిచేస్తాయని జిల్లా విద్యాధికారి డా.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా జగన్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలు,ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు.ప్రతి పాఠశాల నుంచి 5 ప్రాజెక్టులు రూపొందించాలన్నారు.జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయికి పోటీలకు ఎంపికయ్యేలా విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు.6వ తరగతి నుండి 10వ తరగతి చదివే విద్యార్థులు పాల్గొనాలన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి విద్యార్థులు ప్రాజెక్టులు తయారు చేసే విదంగా ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టరీయల్ అధికారి రాజేష్,జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ మండల బాడిలో నూతన పదవులు



**భీమారం,ప్రభాతవార్త:** ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ,మండల అధ్యక్షులు ఎనుగు రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మేడిపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మండల నాయకత్వంలో మండల కాంగ్రెస్ పార్టీ బాడిలో నూతన పదవులు నిర్ణయించడం జరిగింది.ప్రధాన కార్యదర్శిగా చేపూరి నాగరాజు,మండల కార్యదర్శిగా పుప్పాల శ్రీధర్,అధికార ప్రతినిధిగా చొప్పరి ఎర్రన్నను నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు మారం నర్సారెడ్డి,బిసి సెల్ అధ్యక్షులు మాదం వినోద్,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం.లాజర్‌బాయ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని గంగారెడ్డి,పసునూర్ సర్పంచ్ లచ్చునాయక్,మండల ఫిషర్ అధ్యక్షులు జిల్లా రమేష్,సీనియర్ నాయకులు ఉరుమడ్ల నర్సయ్య,గడ్డం శ్రీనివాస్‌రెడ్డి,కుంట నారాయణరెడ్డి,మామిడి తిరుపతిరెడ్డి,దేశెట్టి గంగాధర్,సురేంధర్‌రెడ్డి,యూత్ నాయకుడు మ్యాకల రాజు తదితరులు పాల్గొన్నారు.

## విధులకు ఆటంకం కల్గిస్తే చర్యలు తప్పవు

### ఎస్సై రామ్మోహన్

### రోడ్డుపై రాస్తారోకో నిర్వహించిన 23 మందిపై కేసు నమోదు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** ప్రజలకు ఇబ్బందులు కల్గించే విధంగా విధులకు ఆటంకం కల్గిస్తే చర్యలు తప్పవని ఎస్సై రామ్మోహన్ హెచ్చరించారు. రోడ్డుపై రాస్తారోకో నిర్వహించిన 23 మందిపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన తుడుం శ్రీనాథ్ ప్రేమికురాలు కారణంతో క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనలో ఆదివారం అర్ధరాత్రి రోడ్డుపై ధర్నా-రాస్తారోకో చేసిన సంఘటనలో 23 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు. శ్రీనాథ్ శవంను తన ఇంటి నుండి పోలీస్ సిబ్బంది చెప్పిన వినకుండా విధులకు ఆటంక పర్చి, పోలీస్ వారిని పక్కకు బలవంతంగా నూకేసి శవాన్ని గాంధీ విగ్రహం వరకు తీసుకేళ్లినట్లు తెలిపారు. పోలీస్ సిబ్బంది చెప్పిన వినకుండా ప్రజల శాంతి భద్రతలకు భంగం కల్గిస్తూ పోలీస్ విధులకు ఆటంక పర్చి ప్రజలకు ఇబ్బందులకు గురి చేసినట్లు వెల్లడించారు. విచారణ అనంతరం సంఘటనకు సంబంధించిన 23 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. గ్రామానికి చెందిన ఈసానిపల్లి శేఖర్, గంగి నరేష్, కొత్తపల్లి ప్రవీణ్ ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. మిగతా వారిని త్వరలోనే పట్టుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు పేర్కొన్నారు. చట్టానికి విరుద్ధంగా ప్రజలకు మరియు శాంతి భద్రతలకు ఎవ్వరైన విఘాతం కల్గించిన పక్షంలో తగిన చర్యలు తప్పవని ఎస్సై ఈ సందర్భంగా హెచ్చరించారు.

## నేడు తొలి ఏకాదశి పర్వదినం

మొదటి పేజి తరువాయి...

హిందూ సాంప్రదాయంలో పరమ పవిత్రమైన తిధి.శ్రీ మహావిష్ణువు పాలసముద్రంలో శేషతల్పంపై శయనించే రోజు కాబట్టి ఈ రోజును శయన ఏకాదశి అని పురాణాలు చెబుతున్నాయి. ఖగోళపరంగా చూస్తే ఈ రోజు దాకా ఉత్తర దిశగా వాలి కనిపించే సూర్యుడు ఒకింత దక్షిణ దిశగా వాలినట్లు కనిపిస్తాడు. సూర్యుడు అంటే ప్రత్యక్ష నారాయణుడు.అందువల్ల కూడా మన పూర్వులు ఈ రోజును శయనైకాదశిగా వ్యవహరించి ఉండోచ్చని పండితుల అభిప్రాయం. సంవత్సంలో వచ్చే 24 ఏకాదశుల్లో మొదటిది అత్యంత శ్రేష్టమైనది. పురాణ గాథల ప్రకారం యమబటులు తమ దుందుభుల కోసం చర్మం కావాలని కోరారు. చాతుర్మాస్య, గోపద్మ వ్రతాలు ఆచరించని వారి భార్యల నుంచి ఆది తెమ్మని ఆయన తన దూతల్ని మరో రకంగా చూస్తే పంపించాడడు .నారదుడి ద్వారా విషయం తలెలుసుకున్న శ్రీకృష్ణుడు ద్వారక లోని స్త్రీలందరితోనూ ఆ వ్రతం చేయించాడని ప్రతీతి. గంగ వంటి తీర్థం ,తల్లి వంటి గురువు , విష్ణువు వంటి దైవం, నిరాహారం వంటి తపం, కీర్తి వంటి ధనం , జ్ఞానం వంటి లాభం, ధర్మం వంటి తండ్రి, వివేకం వంటి బంధువు,ఏకాదశి వంటి వ్రతం లేవని భవిష్య, స్కంద పురాణాలు తెలియజేస్తున్నాయి.తొలి ఏకాదశి వచ్చిందంటే ఇక వరుసగా పండుగలు వస్తాయన్న మాటే. అప్పటికి రెండు నెలలుగా ఎలాంటి పండుగలు లేక బోసిపోయిన ఇళ్ళకి కొత్త కళ వస్తుంది.ఈ ఏకాదశి ప్రారంభంతో వెంటనే గురుపూర్ణిమ వస్తుంది. ఆషాడం వెళ్ళగానే శ్రావణమాసం నోములు, వ్రతాలు తరువాత వినాయకచవితి, ఆపై దసరా, దీపావళి, సంక్రాంతి, శివరాత్రి పండుగలు వరుసగా వస్తాయి. ఈ రోజున ఏకాదశి వ్రతం చేసి విష్ణువును పూజించడం ఆచారంగా పాటిస్తారు .భక్తులు చాలా ప్రాంతాల్లో తొలి ఏకాదశి నాడు గోపద్మ వ్రతం చేస్తారు.అంటే గోవును పవిత్రంగా పూజిస్తారు. ఈ నాలుగు నెలలు వర్షాకాలం కాబట్టి పశువుల కొట్టాలను శుభ్రం చేసి వాటికి ఎలాంటి అనారోగ్యం రాకుండా కాపాడుకునే ప్రయత్నం ఇది. అలాగే ఈ నెల బహుళంలో వచ్చే ఏకాదశిని పాపనాశిని ఏకాదశి అంటారు. ఆ రోజు విష్ణువును పూజించి ఏకాదశి వ్రతం చేస్తే జన్మజన్మల పాపాలు నశిస్తాయని నమ్మకం.

# పదవీకే విరమణ... ప్రజా సేవకు కాదు

## - పదవీ ఉన్నా... లేకున్నా... ప్రజలకు సేవ చేస్తాం

## - మాజీ ఎంపిపి పడిగల మానస రాజు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తాజా మాజీ ఎంపిపి, ఎంపిటిసిలకు తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఫ్యాక్స్ వైస్ చైర్మన్ వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కార కార్యక్రమాన్ని నిర్వహించి, శాలువాలతో, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సన్మానించారు. మండలంలోని పలు యువజన సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు శాలువాలతో సత్కరించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ పదవీ అనేది ఐదు సంవత్సరాలు మాత్రమే ఉంటుంది కానీ ప్రజల సమస్యలపై ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమై ఉంటామని అన్నారు. ఎంపిపి పదవీ కాలంలో అధికారులు, గ్రామాల సర్పంచ్‌లు, ప్రతి ఒక్కరూ సహకరించారని ఆమె పేర్కొన్నారు. రానున్న కాలంలో ప్రజల ఆశీర్వాదం ఉంటే మళ్లీ మరొక పదవీలో కొనసాగుతామని ఆశా భావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే కెటిఆర్ సహకారంతో మండలంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు. అనంతరం కురుమ సంఘం మండల అధ్యక్షుడు ఎగురుల కరుణాకర్ మండల తాజా మాజీ ఎంపిటిసిలను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్లు బండి దేవదాస్, కోడూరి భాస్కర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య, మాజీ జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు వలకొండ వేణుగోపాల రావు, జాగృతి మండల అధ్యక్షుడు కందుకూరి రామాగౌడ్, తాజా మాజీ ఎంపిటిసిలు పాల్గొన్నారు.





## కొండాపూర్ గ్రామంలో యువకుడు ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన పిట్టల రాయమల్లు(42) గతంలో ఉపాధి నిమిత్తం సింగపూర్ వెళ్లి పది సంవత్సరాలు ఉండి ఇంటికి వచ్చి పంచర్ షాప్ పెట్టుకొని పనిచేసుకొని జీవినస్తున్నాడు. అయితే రాయమల్లు తండ్రి పది సంవత్సరాల క్రితం ఆత్మహత్య చేసుకొని చనిపోగా,తల్లి మానసిక స్థితి సరిగా లేదు.తరుచు తల్లిదండ్రుల పరిస్థితి గురించి ఆలోచిస్తూ మానసికంగా బాధపడుతూ ఉండేవాడు.కాగా మంగళవారం ఉదయం 6 గంటలకు రాయమల్లు ఇంటిలోని ఫ్యాన్‌కు నైలన్ తాడుతో ఉరి వేసుకొని చనిపోయాడని భార్య స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు వెల్గటూర్ ఎస్సై ఉమాసాగర్ తెలిపారు.



## మధ్యం మత్తులో యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య

రుద్రంగి, ప్రభాతవార్త :

రుద్రంగి మండల కేంద్రంలో సోమవారం రోజున రాత్రి 9గంటల ప్రాంతంలో నేవురుపల్లి రుద్రంగి గ్రామానికి చెందిన నేవూరి ఆంజనేయులు(28)అనే యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆంజనేయులుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రుద్రంగి ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపిన వివరాల ప్రకారం యువకుడు మధ్యం మత్తులో ఇంటికి వచ్చి భార్యను కొట్టి గొడవ చేసి కుటుంబ కలహాలతో జీవితం మీద విరక్తి చెంది, పిల్లల కోసం ఇంటిలో కట్టిన ఉయ్యాలకి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఆంజనేయులు భార్య నేవూరి మమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు రుద్రంగి ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు.



## లక్ష్మీపూర్‌లో డ్రై డేపై అవగాహన

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామంలో వర్షపు నీరు ఇండ్ల పరిసరాల్లో నిల్వకుండా డ్రై డేపై ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాయిామా



మంగళవాంర అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ప్రతీ ఇంటికి వెళ్లి చాలా రోజులుగా నిల్వ ఉన్న నీటిని తొలగింపజేయించారు. నీరు చాలా రోజులుగా నిలిచి ఉండటం వల్ల దోమలు వృద్ధి చెందుతాయని, తద్వారా విష జ్వరాలు వస్తాయని వివరిస్తూ, దోమల లార్వానా అరికట్టే పద్ధతుల గురించి, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇఓ లింగం, పంచాయతీ కార్యదర్శి మౌనిక, ఎంఎల్‌హెచ్‌పి సాయికుమార్, ఎఎన్ఎం మంజూల, ఆశ రమ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## దొంగ అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు

## - మూడు తులాల బంగారం చైన్, ముబైల్‌ఫోన్ స్వాధీనం

## - పరారీలో మరో నిందితుడు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

మహిళ మెడలో బంగారు గొలుసు దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు పంపినట్లు సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి తెలిపారు. మెదక్ జిల్లా గజ్వేల్‌కు చెందిన పర్వతం నర్సింలు అనే వ్యక్తి సిద్ధిపేట జిల్లా దుబ్బాకకు చెందిన మరో వ్యక్తితో కలిసి జూన్ 21న రాత్రి సుమారు రెండున్నర గంటల ప్రాంతంలో తంగళ్ళపల్లి మండలం మల్లాపూర్ గ్రామంలో బాసా ఎల్లవ్వ అనే మహిళ తన ఇంటి ముందు మంచంలో నిద్రిస్తున్న సమయంలో ఇద్దరు వ్యక్తులు ఆమె మెడలోని బంగారు పూసల తాడును తెంపుకొని, ద్విచక్రవాహనంపై పారిపోయారు. అదేవిధంగా వారు తాటిపల్లి బాల కిషన్, ఎడ్ల రమేష్ అనే ఇద్దరు ముబైల్ ఫోన్స్ కూడా దొంగిలించారు. బాస ఎల్లవ్వ తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఈ మేరకు కేసు నమోదు చేసుకొని ముబైల్ నెంబర్ ఆధారంగా నిందితులు సిరిసిల్ల వైపు వస్తున్నారన్న సమాచారం మేరకు తంగళ్ళపల్లి శివారులో పర్వతం నర్సింలును అదుపులోకి తీసుకున్నట్లు సిఐ తెలిపారు. అతని వద్ద నుంచి మూడు తులాల బంగారం చైన్, ఒక ముబైల్ ఫోన్ స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు పంపించినట్లు చెప్పారు. పరారీలో ఉన్న మరో నిందితున్ని కూడా త్వరలోనే పట్టుకుట్టామని తెలిపారు.



## పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య యత్నం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం జోగాపూర్ అనుబంధ గ్రామం గుడిపేటకు చెందిన చింతం బాలరాజు (30) అనే యువకుడు క్రిమి సంహారక పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. భార్య, భర్తల మధ్య గొడవలు రావడంతో సోమవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో క్రిమిసంహారక పురుగుల మందు తాగి 108కి సమాచారం ఇవ్వడంతో సిబ్బంది బాబు, విక్రమ్, జిపిఎస్ ద్వారా సంఘటన స్థలానికి చేరుకొని, బాలరాజును ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీకొట్టిన కారు

## - ఒకరికి తీవ్ర గాయాలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మంగళవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మండల కేంద్రం నుంచి సిరిసిల్ల వైపు వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఓ కారు అతి వేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో ట్రాక్టర్ సైడ్‌కున్న డివైడర్‌ను ఢీకొట్టింది. ట్రాక్టర్‌పై ఉన్న వ్యక్తి కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు అతన్ని 108 ద్వారా ఏరియా ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి సిఐ మొగిలి, ఎస్ఐ సుధాకర్ చేరుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇంకా ఈ సంఘటనపై వివరాలు తెలియాల్సి ఉంది.





# రైతు రుణమాఫీ పట్ల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హర్షం

**రాయికల్, ప్రభాతవార్త**

యూపీఏ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏకకాలంలో 1లక్ష రూపాయాల రుణమాఫీ జరిగిందని, మళ్లీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ హయంలో రూ. 2లక్షల రూపాయలు ఏకకాలంలో రుణమాఫీ చేయడం హర్షించవలిసిన విషయమని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తామన్నారు. విడుతల వారిగా వచ్చే సరికి కేవలం వడ్డీ మాఫీ అమలు కార్య క్రమంగా మిలిగిపోవడం జరిగింది. ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో ప్రభుత్వంపై కొంత ఆర్థిక భారంగా భావించినప్పటికీ రైతు సంక్షేమం ప్రధానమని, రాహుల్‌గాంధీ వరంగల్ డిక్లరేషన్‌లో పేర్కొన్న విధంగా ఏ విధం అయిన ఆంక్షలు లేకుండా కుటుంబం ఒక యూనిట్‌గా ఆగష్టు 15లోపు రూ. 2లక్షల రూపాయలు పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేసే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో సాగు చేయని భూమికి రైతుబంధు ఇవ్వడంతో నిధులు దుర్వినియోగం కావడం జరిగిందని, సాగు చేసే రూతుకు మాత్రమే రైతు భరోసా కల్పించాలని ప్రభుత్వం ముందుకువెళ్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి ఆరు మాసాల్లో మండలంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# అసత్య ఆరోపణలు చేస్తే కఠినంగా వ్యవహరిస్తాం : కౌన్సిలర్ రుద్ర సుజాత

**కోరుట్ల, ప్రభాతవార్త**

తనపై కొందరు వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా అసత్య ఆరోపణలు చేస్తున్నారని, వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని కౌన్సిలర్ రుద్ర సుజాత, జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ తమపై సోషల్ మీడియాలో చేస్తున్న ఆరోపణలు రుజువు చేస్తే తమ పదవులకు రాజీనామా చేస్తామన్నారు. కొంత మంది వ్యక్తులు తమ ఎదుగుదలను చూసి ఓర్వలేక ఇలాంటి పనులకు పాల్పడుతున్నారని, బీసీలను అణుగదొక్కాలని చూస్తే ఊరుకోబోమన్నారు. తమ వార్డులో అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసే డబ్బులు డిమాండ్ చేశామంటూ సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ చేయడం సరికాదన్నారు. అక్రమంగా చేపడుతున్న నిర్మాణాలను కూల్చివేయాలని లేనిపక్షంలో నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. బీజేపీలోనే ఉన్న కొంత మంది వ్యక్తులు తమపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, వారిపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామన్నారు.



# ఫుట్‌పాత్‌పై వ్యాపారాలు కొనసాగించవద్దు

**గకోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణ ప్రజలు అనేక ఏళ్లుగా ఎదురుచూస్తున్న ప్రధాన సమస్య ఫుట్‌పాత్‌పై వ్యాపారస్తులు తమ వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఈ వ్యాపారాల వల్ల అనేక ప్రమాదాలు జరుగుతాయని వాటి నివారణకు ఫుట్‌పాత్‌పై క్రయ విక్రయాలు కొనసాగించకూడదని అనేక మార్లు మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందించగా జిల్లా కలెక్టర్ దృష్టికి మున్సిపల్ అధికారులు తీసుకెళ్లారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ ఆధ్వర్యంలో మంగళవారం ఫుట్‌పాత్‌లపై ఉన్న దుకాణాలక సంబంధించిన అక్రమంగా ఉంచిన బోర్డులను, సామాగ్రిని తొలగించి స్వాధీనం చేసుకన్నారు. ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు కొనసాగిస్తే రూ. 5వేల జరిమానా విధిస్తామని కమీషనర్ బట్టు తిరుపతి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీపీఓ ప్రవీణ్‌కుమార్, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ రమ్య,



## ఎరువుల దుకాణాల తనిఖీ

**కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త**

పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను వ్యవసాయ సహాయ సంచాలకులు లావణ్య ఆకస్మిక తనిఖీ చేపట్టారు. దుకాణాల్లోని నిల్వలు, స్టాక్ రిజిస్టర్, ఈ -పాస్ మిషన్‌లను పరిశీలించారు. డీలర్స్ తప్పనిసరిగా ఎరువులను ఈ-పాస్ యంత్రం ద్వారానే విక్రయించాలని, విత్తనాల పురుగుల మందులు అమ్మేటప్పుడు రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలన్నారు. ఆమె వెంట వ్యవసాయ అధికారి నాగమణి, కోరుట్ల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి నరేష్‌లున్నారు.



## హైమాస్ లైట్ల ప్రారంభం

**మేడిపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని కట్లకుంట గ్రామంలో జడ్పీటీసీ నిధులు రూ. 1లక్ష 50వేలను హైమాస్ లైట్ల కోసం జడ్పీ వైస్ చైర్మెన్ హరిచరణ్‌రావు మంజూరి చేశారు. ఇట్టి నిధులతో స్థానిక హన్మాన్ ఆలయం వద్ద హైమాస్ లైట్స్‌ను కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ మిట్టపల్లి రమేష్‌రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు హైమద్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆం "ఎస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.






## అంగన్‌వాడి ముద్దు ప్రైవేట్ వద్దు

**కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:**

మండలంలోని గుమ్లాపూర్, మోహన్‌రావుపేట ధర్మారం, యూసుఫ్‌నగర్ గ్రామాల్లో అమ్మమాట అంగన్‌వాడి బాట కార్యక్రమం నిర్వహించారు.



అయిలాపూర్ గ్రామ పంచాయతి అవరణలో అమ్మమాట అంగన్‌వాడి భాగంగా ఎంపీఓ నీరజ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా సంపూర్ణ భోజనం ప్రతి



గర్భిణి, బాలింతల, పిల్లలు వినియోగించుకోవాలన్నారు. అంగన్‌వాడి ముద్దు ప్రైవేట్ వద్దు అవగాహణ కల్పించాలని3.5సంవత్సరాల పిల్లలును అంగన్‌వాడి కేంద్రానికి క్రమం తప్పకుండా పంపాలన్నారు. చేర్పించాలని ఈ కార్యక్రమంలో కార్యదర్శి నవీన్, సూపర్‌వైజర్ నమీనాసుల్తాన , హైనీమాధ్యు, అంగన్‌వాడి టీచర్ల రాజమణి, మంజుల, సుజాత, కాశేశ్వరి, శైలజ, విమల, సుమతి, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పరిశీలన

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నియోజకవర్గ కేంద్రం కోరుట్లలో శ్రీసత్యసాయి సేవా సమితి ట్రస్ట్ ఆలయ సమీపంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరీ చేశారు. ఇట్టి పనులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీసత్యసాయి సేవ సమితి సభ్యులు చేస్తున్న సామాజిక సేవలను గొప్పవన్నారు. అనంతరం కృష్ణారావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, సంగ లింగం, ఎంబేరి నాగభూషణం, ఆడెపు మధు, మచ్చ కవిత, సత్యనారాయణ, రియాజ్, రాజేష్, ట్రస్ట్ సభ్యులు వేముల మాణిక్యం, చింత రూపలత, అశోక్, రాజేశం, నందకిశోర్, ఉమాపతి, ప్రభాకర్, సుభాష్, లక్ష్మీబాయి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# బడిబాటలో అంగన్వాడీ టీచర్లు

**గొల్లపల్లి,(ప్రభాతవార్త) :** అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు పౌష్టికాహారంతో పాటు ఆట పాటలతో ప్రాథమిక విద్య అందింస్తుండగా ప్రభుత్వ ఆదేశాల మేరకు అంగన్వాడీ కేంద్రాలలో నమోదు సంఖ్యను పెంచాలని కోరుతూ అంగన్వాడీల ఆధ్వర్యంలో బడిబాట నిర్వహిస్తున్నట్లు అంగన్వాడీ సూపర్వైజర్ మమత అన్నారు. గొల్లపల్లి మండలంలోని చిల్వాకోడూర్, భీంరాజ్‌పల్లి, గోవింద్‌పల్లి ,తిరుమలాపూర్ ,ఆత్మకూర్, అగ్గిమల్ల, దమ్మన్నపేట కేంద్రాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా సూపర్వైజర్ టీచర్లు మాట్లాడు తూ బడి ఈడు పిల్లల్ని తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని కోరుతూ వార్డులో ర్యాలీ నిర్వహించారు. 5 సంవత్సరాల లోపు చిన్నారులను గుర్తించి వారిని అంగన్వాడీ కేంద్రాలకు పంపే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటర్డ్ జెసి కందుకూరి కృష్ణారెడ్డి, బొమ్మెన కుమార్, ఉపాధ్యాయురాల్లు లత, మాజీ సర్పంచ్ రేవెళ్ల సత్యనారాయణ, చెందోళి ప్యాక్స్ వైస్ చైర్మన్ రేవెళ్ల సత్తయ్య, టీచర్లు సులోచన, సరోజన, పద్మ ,విజయలక్ష్మి, సుశీల, సైండ్ల రజిత, పంచాయతీ కార్యదర్శి, మహేష్, ఆశ వర్కర్ లత, కారోబార్ మల్లేష్, వెంకటేష్ గ్రామస్తులు పిల్లలు పాల్గొన్నారు.



## మహిళ శక్తి యూనిట్లను పరిశీలించిన ప్రాజెక్టు అధికారి వెంకటేష్

**జగిత్యాల టౌన్,(ప్రభాతవార్త) :** జగిత్యాల అర్బన్, రూరల్ మండలంలోని అంబారిపేట, చల్‌గల్ గ్రామాల్లో మహిళా సంఘాల సభ్యురాళ్లచే ఆయా మహిళా శక్తి యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి వివిధ అంశాలను జిల్లా ప్రాజెక్టు అధికారి వెంకటేష్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నాటుకోళ్ల పెంపకం బ్యూటీ యూనిట్లు, పిండి ,మిర్చి, పసుపు గిర్ని యూనిట్లు, పాడి గేదెల పెంపకం, క్యాంటీన్ ఏర్పాటు ఆహార ఉత్పత్తి కేంద్రాలు హోటల్ నిర్వహణ తదితర అంశాలను లబ్ధిదారులతో మాట్లాడి యూనిట్ల ఏర్పాటు, రుణ సౌకర్యం తదితర అంశాలను పరిశీలించడం జరిగిందని అన్నారు. మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కారక్రమంలో ఎపియం వి. గంగాధర్, సిసిలు విద్యసాగర్, గంగారాం, వి.ఓ అధ్యక్షురాలు కళావతి, విఓఎలు శేఖర్, లౌక్య పలువురు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి,(ప్రభాతవార్త) :** విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండల కేంద్రంలోని మైనార్టీ పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్బంగా పాఠశాలలోని సమస్యల్ని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించి ధర్మపురిని సరస్వతి నిలయంగా మార్చడం కోసం కృషి చేస్తానని అన్నారు. ధర్మపురి నియోజకవర్గంలో పక్కా పాఠశాల భవనాలులేని చోట్ల భవనాలు నిర్మిస్తామని విద్యాపరమైన సమస్యలు ఏదైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తరుచుగా పాఠశాలలను సందర్శిస్తానని అన్నారు. అనంతరం మోహారం పండుగ సందర్బంగా స్థానిక మజీద్ వద్దకు వెళ్లి పీర్లను దర్శించుకున్నారు. ఈ సందర్బంగా తన వెంట కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

### భారీ ఆస్తి నష్టం

**వెల్గటూర్,(ప్రభాతవార్త) :** వెల్గటూర్ మండలం పైడిపల్లి గ్రామంలో మంగళవారం ప్రమాదవశాత్తు వల్ల అగ్ని ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళితే అగ్ని ప్రమాదంలో గాదనవేణి సత్తయ్యకు చెందిన ఇల్లు దగ్ధమైంది. ఈ అగ్ని ప్రమాదంలో బంగారంతో పాటు ఆభరణాలు, నగదు రెండు లక్షల రూపాయలు అన్నదమ్ములకు సంబంధించిన ఆస్తిపత్రాలు కాలిపోయినట్లు సమాచారం. సుమారు నాలుగు లక్షల వరకు వీటి విలువ ఉంటుందని కుటుంబ సభ్యులు తెలిపారు. బయట ఉన్న వాళ్ళు ఇంటి నుంచి పొగలు రావడంతో చూసి వారి ఇంటికి వెళ్లి చూడగా అప్పటికే ఇల్లంతా మంటలు చెలరేగి పొగతో నిండిపోయింది. ఫైర్ సిబ్బందికి ఫోన్ చేయగా వచ్చి మంటలు ఆర్పారు. షార్ట్ సర్క్యూట్‌తో ఈ ప్రమాదం జరిగినట్లు ఫైర్‌సిబ్బంది తెలిపారు. షార్ట్ సర్క్యూట్‌తో ప్రక్కన ఉన్న ఫ్రిడ్జ్‌కు అంటుకోగా అందులోని గ్యాస్ సిలిండర్ పేలడంతో మంటలు ఎక్కువై ఇల్లంతా కాలిపోయింది. కష్టపడి ఇల్లునిర్మించుకుంటే కళ్లముందే ఇల్లుకాలిపోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ప్రభుత్వం ఎలాగైనా మమ్ములను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.



# జగిత్యాల వార్త



## భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకలు

**గొల్లపల్లి,(ప్రభాతవార్త) :** మండలంలోని వివిధ గ్రామాలలో మంగళవారం మొహర్రం వేడుకలు కులమతాలకు అతీతంగా ఘనంగా నిర్వహించారు. గొల్లపల్లి మండలంలోని పలు గ్రామాలతో పాటు మండల కేంద్రంలో పీరిల పండుగను ఐదు రోజుల పాటు నిర్వహించారు. భక్తులు బెల్లం, కుడకలు చదివించి మొక్కులు చెల్లించుకున్నారు. సోమవారం రాత్రి అగ్నిగుండం కాల్చగా అసయి దులా హారతి అంటూ దాని చుట్టు నృత్యాలు చేసుకుంటూ తిరిగారు. పెద్దపులి వేషధారణలతో డప్పు చప్పుళ్లతో నృత్యాలు చేశారు. మంగళవారం రోజున పీరిలను భక్తిశ్రద్దలతో గ్రామంలో వీధుల గుండా ఊరేగించి నిమజ్జనం చేశారు. అందరిని చల్లంగా చూడాలని భక్తులు మొక్కుకున్నారు.



## అరుణాచలేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**గొల్లపల్లి,(ప్రభాతవార్త) :** తమిళనాడులోని అరుణాచలంలో పరమేశ్వరున్ని దర్శించుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు. దక్షిణభారతంలో వెలసిన పంచలింగ క్షేత్రంలో అగ్ని భూతమునకు ప్రతీక తమిళనాడులోని జ్యోతిర్లింగ స్వరూపం అయిన సాక్షాత్తు అరుచలేశ్వరస్వామిని సతి సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు.



## రైతు వేదికలకు విసి యూనిట్లు పంపిణీ

**వెల్గటూర్,(ప్రభాతవార్త) :** రైతు నేస్తం కార్యక్రమం ద్వారా నేరుగా రైతులతో ముఖాముఖి మాట్లాడాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమంతో రైతులకు అవగాహన కల్పించేందుకు (2) విసి యూనిట్లను రైతు వేదికలకు పంపిణీ చేశారు. ఎండపల్లి మండలంలోని గొడిశెలపేట రైతు వేదికకు ఒక్కో యూనిట్ చొప్పున మంగళవారం పంపిణీ చేసినట్లు వ్యవసాయ విస్తరణ అధికారి అయ్యోరి వినోద్ తెలిపారు. ఈ సందర్బంగా ఏఈవో వినోద్ మాట్లాడుతూ రైతు నేస్తం ద్వారా రెండు రైతు వేదికలకు ప్రభుత్వం ద్వారా విసి యూనిట్ల పంపిణీ చేసారని వీటి ద్వారా ప్రతి మంగళవారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖమంత్రి, శాస్త్రవేత్తలు ఉన్నత అధికారులతో రైతులు నేరుగా మాట్లాడవచ్చని అన్నారు. విసి యూనిట్లలో భాగంగా టిఫైబర్ నెట్ కంప్యూటర్ సమ్‌సాంగ్ టివిని అందించినట్లు వినోద్ తెలిపారు.



# ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చకుంటే నిలదీయండి

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:
పట్టణంలోని నరేందర్‌రెడ్డి గార్డెన్‌లో జగిత్యాల జిల్లా కార్యవర్గ సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యవర్య సమావేశంలో జిల్లా అధ్యక్షులు మొరంపెల్లి సత్యనారాయణ అధ్యక్షతన ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు పల్లె గంగారెడ్డి, గద్దె భూమన్న, వెంకట రమణి హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశానికి ముఖ్య ప్రముఖులు మాట్లాడారు. జిల్లాలో రెండు స్థానాలు గెలవడం సంతోషకరమని గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా 45 నియోజకవర్గంలో ముందంజలో ఉందని వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని అన్నారు. ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేసి వచ్చే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ధనిక తెలంగాణను కేసీఆర్ ప్రభుత్వం అప్పుల పాలు చేసిందని అందుకే ప్రజలు తిరస్కరించారని ఆరు గ్యారెంటీలతో మోస పూరిత హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని వాటిని అమలు చేయడలేదని దినకోసం బిజెపి ప్రతి కార్యకర్త పోరాడాలన్నారు. ఫింఛన్ల పెంపు నూతన పింఛన్లు యువతకు 2500 ఫించన్ మంజూరు హామీ తుంగలో తొక్కారని, రైతు భరోసా నట్టేట ముంచారని, రుణమాఫీ అని రేషన్‌కార్డు సాకు చూపించి రైతు లబ్దిదారులకు మోసం చేశారని, కళ్యాణ లక్ష్మి లక్ష రూపాయలు తులం బంగారం 18 సంవత్సరాల యువతికి స్కూటీ హామీ ఇవ్వడం లేదని ఇలా చెప్పుకుంటూ పోతే మోసాల ప్రభుత్వం హామీలతో గెలిచి ప్రజలను దగా చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు పడిపల్లి సత్యనారాయణ, గద్దె భూమన్న, వెంకటరమణి, వడ్డేపల్లి శ్రీనివాస్, చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, జనరల్ సెక్రటరీ యాదగిరి బాబు, మధుకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్, భోగ శ్రావణి, పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, రుద్ర శ్రీనివాస్, కన్న అంజయన, పిల్లి శ్రీనివాస్, నరేందర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, ఇల్లెందుల శ్రీనివాస్, దొనికెల నవీన్, సదాశివ్, విజయ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఇద్దరు వాహన దొంగల అరెస్ట్

### - డీఎస్పీ ఉమామహేశ్వరరావు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:
ఇద్దరు వాహన దొంగలను అరెస్ట్ చేసినట్లు మెట్‌పల్లి డీఎస్పీ ఉమమహేశ్వర రావు తెలిపారు. కోరుట్ల మండలం రామారావుపల్లె గ్రామానికి చెందిన పొన్నం రవీందర్ గౌడ్, మల్లాపూర్ మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన మదికుంట మహేష్‌లను మంగళవారం



పట్టుకొని అరెస్ట్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడారు. మండలంలోని చౌలమద్ది గ్రామ శివారులో మహేందర్ ట్రాక్టర్ ట్రాలీ పార్క్ చేయగా అట్టి ట్రాక్టర్ ట్రాలీని పొన్నం రవీందర్ గౌడ్ దొంగిలించి చౌలమద్ది గ్రామ శివారులో దాచిపెట్టగా, మార్కెట్ యార్డ్ దగ్గరలో మణికంఠ వైన్స్ దగ్గర టీవీఎస్ సిటీ ద్విచక్ర వాహవాన్ని దొంగిలించి వాహనంతో పారిపోయిన మహేష్‌లను పట్టణంలోన బస్‌డిపో వద్ద వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా పట్టుబడినట్లు ఆయన పేర్కొన్నారు. జల్సాలకు అలవాటుపడి దొంగతనాలకు పాల్పడినట్లు డీఎస్పీ వెల్లడించారు. వాహన దొంగలను చాకచాక్యంగా పట్టుకున్నందుకు సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్సై చిరంజీవి, సిబ్బందిని డీఎస్పీ ఉమామహేశ్వరరావు అభినందించారు.

## అమ్మమాట.. అంగన్‌వాడీ బాట

మెట్‌పల్లి, ప్రభాతవార్త:
మండలంలోని ఆరపేట గ్రామంలో అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమం ఐసిడియస్ సూపర్‌వైజర్ హైమది బేగం ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్‌లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ పిల్లలకు ప్రీస్కూల్ విద్యను సులువైన పద్ధతిలో అంగన్‌వాడీ టీచర్‌ల ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. ఆట, పాట, కళ, సృజనాత్మకత ద్వారా టీచర్‌లు అందించడం జరుగుతుందన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రానికి పంపాలని కోరారు. విద్యతో పాటు మంచి పౌష్ఠిక ఆహార లభిస్తుందని, శిశువుకు ఆరగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణ కల్పించ వచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు భూలక్ష్మి, సరోజ, ఆయాలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## కరాటే విద్యార్థికి సన్మానం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:
జగిత్యాల జిల్లాలో జరిగిన డిస్ట్రిక్ట్ తైక్వాండో ఛాంపియన్ షిప్, స్టేట్ సెలక్షన్స్‌లో పాల్గొని జిల్లాలోనే అత్యంత ప్రతిభ కనబరిచి మెట్‌పల్లి



పట్టణానికి చంఎదిన ఎలగందుల అజయ్ కుమార్తె స్తైర్య 30కి పైగా విద్యార్థులు ఈ నెల 20న మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో జరిగే స్టేట్ లెవల్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ అర్హత సాధించారు. జిల్లా తైక్వాండో అసోసియేసన్ వైస్ ప్రెసిడెంట్ అయినా నావనంది రమేష్ తెలిపారు. పోటీలకు ఎంపికైన చిన్నారిని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు, స్నేహాలయ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోట కిరణ్‌కుమార్ అభినందించారు.

## విద్యార్థులకు నోటుబుక్కుల అందజేత

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:
ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 30 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ మెట్‌పల్లి ఆధ్వర్యంలో ఉచితంగా లాంగ్ నోటుబుక్స్, షార్ట్ నోట్ బుక్స్, స్టేషనరీ సంవత్సరానికి సరిపడ అందించడం జరిగింది. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 1603 మంది విద్యార్థులకు ఇవ్వడం జరగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచ్ నేరేళ్ళ హేమలత దేవేందర్, విజయ్, కార్తీక్, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## నడికుడ గ్రామంలో ఘనంగా సీత్లా పండుగ

మల్లాపూర్, ప్రభాతవార్త:
మల్లాపూర్ మండలంలోని నడికుడ గ్రామంలో మంగళవారం సీత్లా



పండుగను ఘనంగా జరుపుకున్నారు. బంజారా మహిళలు సాంప్రదాయ నృత్యంతో ఆడిపాడి ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలలో నడికుడ మాజీ సర్పంచ్ బూక్యా రుక్మా రవి, బూక్యా రాజేష్, తిరుపతి, సుమన్, రాజు, మోహన్, రమేష్, శేఖర్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్‌కు సన్మానం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:
అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమితులైన అబ్దుల్ హఫీజ్‌ను పట్టణానికి చెందిన మార్కాజీ ఇంతేజామి కమిటీ మిల్లతే ఏ ఇస్లామియ



అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫారుక్, నయీం, సాజిత్ పాల్గొన్నారు.

## ప్రత్యేకాధికారి చేతుల మీదుగా అథ్లెట్ హర్షవర్ధన్‌కు సన్మానం

మల్లాపూర్, ప్రభాతవార్త:
మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన గణపతి హర్షవర్ధన్ ఇటీవల అండర్ 12 రన్నింగ్ పోటీలలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి ప్రశంస పత్రం స్వీకరించడం పట్ల చిట్టాపూర్ ప్రత్యేకాధికారి, ఎంపివో జగదీశ్వర్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిధవర్ సురేష్, పంచాయితీ కార్యదర్శి ప్రవీణ్, కారోబార్ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ మైస లక్ష్మి, దేవ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



# గల్ఫ్ సంక్షేమ కోసం ఈ బడ్జెట్‌లో 500 కోట్లు కేటాయించాలి

## - ప్రభుత్వ సలహాదారు, ప్రభుత్వ విప్‌లకు జెఏసి బృందం వినతి

ముస్తాబాద్, ప్రభాతవార్త.

గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమం కోసం ఈ సారి రాష్ట్ర బడ్జెట్‌లో 500 కోట్ల రూపాయలను కేటాయించాలని గల్ఫ్ జెఏసి బృందం హైదరాబాద్‌లో సోమవారం ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డికి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. గత ఏప్రిల్ నెల 16న తాజ్ దక్కన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన గల్ఫ్ భరోసాను కార్యరూపంలో త్వరగా తేవాలని, అందుకు ముందుగానే మేనిఫెస్టోలో ఉన్న ఈ బడ్జెట్‌ను కేటాయించాలని కోరారు. గల్ఫ్ తదితర దేశాలలోని వలస కార్మికుల సంక్షేమం కోసం గల్ఫ్ అండ్ అదర్ ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, సమగ్ర ప్రవాస భారతీయుల విధానం ప్రవేశ పెట్టాలని వారు కోరారు. దీనికి వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. గల్ఫ్ మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లింపు గురించి స్పష్టమైన జీవోను విడుదల చేయాలని, గల్ఫ్ తదితర దేశాలకు వెళ్లిన వారి గురించి సమగ్ర సర్వే చేయించాలని, రేషన్ కార్డుల నుంచి, ఓటర్ లిస్ట్ నుంచి గల్ఫ్ కార్మికుల పేర్లు తొలగించవద్దని విజ్ఞప్తి చేశారు. వినతి అందజేసిన వారిలో రాష్ట్ర గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, టిపిసిసి ఎన్ఆర్ఐ ప్రెసిడెంట్ మంద భీం రెడ్డి, రాష్ట్ర గల్ఫ్ జెఏసి నాయకులు గంగుల మురళీధర్ రెడ్డి, గల్ఫ్ జెఏసి జాయింట్ సెక్రటరీ తోట ధర్మేందర్, కట్ట మనోజ్ తదితరులున్నారు.



# బాసర త్రిబుల్ ఐటికి ఎంపికైన జ్ఞాప దీప్ విద్యార్థి

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లబొప్పాపూర్ గ్రామంలోని జ్ఞానదీప్ పాఠశాలలో పదవ తరగతి చదివిన ఎం.శ్రీలేష్ గౌతమ్ బాసర త్రిబుల్ ఐటికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మినారాయణ తెలిపారు. అనంతరం ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్, ఎస్ఐ ఎన్.రమాకాంత్‌లు విద్యార్థి శ్రీలేష్ గౌతమ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రాచర్ల బొప్పాపూర్ జ్ఞానదీప్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థి శ్రీలేష్ గౌతం ఎస్ఎస్‌సిలో అత్యధిక మార్కులను సాధించి బాసర త్రిబుల్ ఐటిలో సీటును సాధించాడు. సిఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్ఐ ఎన్.రమాకాంత్ విద్యార్థి శ్రీలేష్ గౌతమ్‌ను మెమెంటో, శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ సిబ్బందితో పాఠశాల నిర్వహిస్తున్న కరస్పాండెంట్ లక్ష్మినారాయణను అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ మిట్టపల్లి లక్ష్మినారాయణ మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి సహకరిస్తున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయ బృందానికి, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాలలో ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

## ఏబివిపి హాస్టల్స్ రాష్ట్ర కన్వీనర్ మారవేని రంజిత్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత సమస్యలను వేంటనే పరిష్కరించాలని ఏబివిపి హాస్టల్స్ రాష్ట్ర కన్వీనర్ మారవేణి రంజిత్ డిమాండ్ చేశారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో రంజిత్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. పాఠశాలలోని సమస్యలను పరిష్కరించడం లేదని అన్నారు. శిథిలావస్థలో ఉన్న భవనాలు ఉన్నాయని అన్నారు. స్వీపర్ లేక విద్యార్థులు ఉపాధ్యాయిలే చీపుర్లు పట్టుకొని ఉడుస్తున్న పరిస్థితి ఉందని అన్నారు. సమస్యలు పరిష్కరం కాకపోతే అమరణ నిరహార దీక్ష చేయడం జరుగుతుందని అన్నారు ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్ లోపెల్లి రాజు, శ్రీనివాస్, నితిన్, అఖిల్,గౌతమ్, జగన్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.




# నిధులు రాక అసంపూర్తిగా ముస్లిం మైనారిటీ భవనం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త.

ఇల్లంతకుంట మండల కేంద్రంలో నిర్మించతలపెట్టిన ముస్లింమైనారిటీ భవనం నిధుల లేమితో అసంపూర్తిగా నిర్మితమై ఉన్నది. వివరాల్లోకి వెళ్తే... ఇల్లంతకుంటలోని ప్రభుత్వ భూమిలో మైనారిటీ భవన నిర్మాణం కోసం గాను 2023లో ఏడు లక్షల రూపాయల మంజూరీతో ప్రొసిడింగ్ జారీ అయినట్లు ఇల్లంతకుంట గ్రామ తాజా మాజీ సర్పంచ్ భాగ్యలక్ష్మి రాజు తెలిపారు. మైనారిటీ భవనం కోసం ఉన్న 9గుంటల స్థలంలో మైనారిటీ భవన నిర్మాణం ప్రారంభించారు. భవన నిర్మాణం బేస్మెంట్ నిర్మాణం పూర్తి చేసి, ఫిల్లర్లు కూడా పూర్తి చేశారు. ఇక్కడ వరకు నిర్మితమైన ఖర్చులు రెండున్నర లక్షల రూపాయలు అయినట్లు మాజీ సర్పంచ్ పేర్కొన్నారు. నిధులు రాకపోవడంతో భవన నిర్మాణ పనిని అసంపూర్తిగా వదిలేసినట్లు మాజీ సర్పంచ్ పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రస్తు ప్రభుత్వ నాయకులు అసంపూర్తి నిర్మితమైన మైనారిటీ భవన నిర్మాణం కోసం గాను నిధులు మంజూరు చేయాలని మండల ముస్లిం మైనారిటీ ప్రజలు కోరుతున్నారు. ఆసక్తికర విషయం ఏమిటంటే ఈ స్థలానికి రోడ్డు సౌకర్యం లేదు. స్థలం చుట్టూ ప్రైవేట్ వ్యక్తుల భూములున్నాయి.






# నేడు పాక్స్ వారి భారత్ పెట్రోల్, డీజిల్ పంపుల ప్రారంభోత్సవం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త.

ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి ఇల్లంతకుంట పాక్స్ వారి భారత్ పెట్రోలియం, డీజిల్ పంపుల ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం



జరుగనున్నట్లు పాక్స్ చైర్మన్లు రొడ్ల తిరుపతి రెడ్డి, అన్నాడి అనంత రెడ్డిలు సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మానకొండూరు నియోజక వర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కెడిసిసిబి చైర్మన్ కొండూరి రవీందర్ రావు, కో ఆపరేటివ్ జిల్లా అధికారి బుద్ధ నాయుడు పాల్గొననున్నట్లు చైర్మన్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయా సొసైటీల డైరెక్టర్లు, రైతులు, సొసైటీ సభ్యులు, ప్రజలు హాజరు కావాలని వారు కోరరు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట పాక్స్ కార్యదర్శి రవీందర్ రెడ్డి, గాలిపల్లి పాక్స్ కార్యదర్శి మల్లేశం, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# పీరీల మసీదు ముందు సాదుల్లా బాబా గుర్రం ఏర్పాటు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త.

ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామంలో పీరీల మసీదు ముందు 35వేలతో నిర్మించిన సాదుల్లా బాబా గుర్రం ప్రతిష్టాపన మంగళవారం



జరిగింది. పెద్ద గుట్ట బడే పహాడ్ దర్గాలోని సాదుల్లా బాబా యొక్క గుర్ర ప్రతిష్టాపనకు అయ్యే ఖర్చులను స్థానిక నాయకుడు ఒల్లాల వెంకటేశం అందజేసినట్లు ముజావర్ సలీం పీరిల కమిటీ అధ్యక్షులు రాములు తెలిపారు. అనంతారంలో 10 పీరీలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో అనంతారం పీరీల కమిటీ అధ్యక్షులు రాములు, ఉపాధ్యక్షులు బడుగు లింగం, కార్యవర్గ సభ్యులు, ముస్లిం సోదరులున్నారు.

# 13వ వార్డులో అంగన్‌వాడీ బడిబాట...

సిరిసిల్ల బ్యూరో, జూలై 16, ప్రభాతవార్త :

సిరిసిల్ల పట్టణంలోని రాళ్ళబావి అంగన్‌వాడీ కేంద్రం ఆద్వర్యంలో బడి బాట కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. వార్డులో తిరుగుతూ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ నెరేళ్ల శైలు శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో బాలల సంరక్షణ, విద్యను బోదిస్తూ బలోపేతం చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. బాలలకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను అందరు వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ లక్కిరెడ్డి రజనీ, ఆశ వర్కర్ వర్ష అంగన్‌వాడీ పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగఫలితమే మొహర్రం పండుగ



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** వీర మరణానికి ప్రతీకగా నిలిచిన మొహర్రం.. నేడు ప్రపంచ వ్యాప్తంగా జరుగనుంది. ఈ పండుగను ముస్లింలతో పాటు హిందువులు, ఇతర మతస్తులు నాటి నుండి నేటి వరకు సాంప్రదాయంగా వస్తుంది. ఇస్లామియా సంవత్సరాదిలో మొదటి నెల విషాదంతో మొదలవుతుంది. అదే మొహర్రం నెల అంటారు.. మొహర్రం నెలలో 10వ తారీఖున " యౌమె అషురా " అంటారు. మహ్మద్ ప్రవక్త మనమడు హజ్రత్ హుస్సేన్ మృతికి సంతాప సూచకంగా మొదటి 10రోజులను పాటిస్తారు. ఇస్లాం మతం చివరి ప్రవక్త అయిన హజ్రత్ మహమ్మద్ ముస్తఫా సల్లాల్లాహు అలైమి వసల్లం కూతురు హజ్రత్ బీబీలు ఈ సంతాప దినాలను ఇస్లామియా పద్దతిలో నిర్వహించారు. సుమారు 1400 సంవత్సరాల క్రితం " షామ్ " రాజ్యాన్ని ప్రసు_తం ఇరాక్‌గా పిలువబడే ప్రాంతంలో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోకి వస్తే.. ముస్లింలు, హిందువులు మొహర్రం పండుగను (పీర్ల పండుగగా) అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. మొహర్రం నెల పట్ల సామాన్య ప్రజల్లో కొన్ని అపోహాలు, మూడాచారాలు నెలకొని ఉన్నాయి. ఈ నెల మొహర్రం 10వ రోజున హజ్రత్ ఇమాం హుస్సేన్ (రజీ) విరామరణం పొందిన రోజును పీర్లను ఎత్తడం.. గుండెలు బాదుకోవడం.. పెడబొబ్బలు పెట్టడం.. నిప్పుల్లో దుకడం కొన్ని ప్రాంతాల్లో చేస్తుంటారు. మన ప్రాంతాలలో పీరిలను నిలబెట్టి తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక ఊరేగింపులు చేయడం, మట్కిలు చేయడం జరుగుతుంది. ఈ మొహర్రం నెలలో పెళ్లిళ్లు, శుభకార్యాలు జరపకూడదని ఇస్లాం మతం చెబుతుంది. ముస్లింలు ఈ విషయాన్ని గుర్తించి, వారి దార్మిక బాధలను గుర్తిరిగి, మహ్మద్ ప్రవక్త ముహమ్మద్ ముస్తపా సల్లాల్లాహు అలై వసల్లం చూపిన మార్గాన్ని అనుసరించినట్లయితే నిజమైన లోక కళ్యాణం జరుగుతుందని ప్రజలు భక్తి విశ్వాసాలతో నమ్ముతారు.

# ఆల్ఫోర్స్ పాఠశాలలో మోహింది ఉత్సవ్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రకృతి ఒడిలో అందాన్ని అనుభవించడం ,ప్రకృతి పరమైన ప్రక్రియను కొనసాగించడం చాలా సంతృప్తినిస్తుందని పాఠశాల నిర్వాహకులు స్థానిక కృష్ణానగర్‌లోని ఆల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో అట్టహాసంగా మెహింది ఉత్సవ్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆషాడ మాసంలో మహిళలకు అత్యంత ప్రీతికరమైన మైదాకు విశిష్టతను తెలియజేయడానికి ప్రాగణంలో ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆషాడ మాసం చాలా విశిష్టమైనదని ఎంతో ప్రత్యేకత సంచరించుకుందని తెలుపుతూ ఈ మాసంలో చాలా మంది ప్రకృతి ఒడి అందాన్ని ఆస్వాదించాలనుకుంటారని అన్నారు. మైదాకు పెట్టుకోవడం వల్ల శరీరంలోని రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. వేడుకలో భాగంగా చిన్నారులు సాంప్రదాయ దుస్తులను ధరించి పండుగ వాతావరణాన్ని విస్తృతం చేశారు. చిన్నారులు ప్రదర్శించిన అమ్మమ్మ తెచ్చింది. మైదాకు నానమ్మ తెచ్చింది మైదాకు మేము పెట్టుకున్నాం మైదాకు మా ఇంట్లో మొలిపింది ఆకు మైదాకు మెరిసింది ఆకు మైదాకు పలు నృత్యాలు చాలా ఆకర్షనీయంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు రుణ పడి ఉంటా



**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి మండల కేంద్రానికి చెందిన రాజూరి శివ కృష్ణ గత రెండు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో బస్సు కింద పడి కాళ్లు, చేతులు విరిగి అప్పులు చేసి వైద్యం చేయించుకోగా, ముఖ్యమంత్రి సమాయ నిధి కోసం అప్పటి ఎమ్మెల్యే రమేష్‌బాబు వద్ద దరఖాస్తు చేసిన ఫలితం లేదని శివకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదానికి గురై మంచానికి పరిమితం కాగా, అప్పటి అధికార పార్టీ నాయకులు పరామర్శించిన దాఖాలాలు లేవని అన్నారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తన ఇంటికి వచ్చి రెండు సార్లు పరామర్శించి, ధైర్యం నింపడంతోపాటు 60వేల సిఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిఖ సహాయం చేశాడని గుర్తు చేశారు. సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేసిన ఎమ్మెల్యేకు రుణ పడి ఉంటానని శివ కృష్ణ తెలిపారు. ఈ రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ నాయకులు చింతపంటి రామస్వామి, నాగం కుమార్, పులి సత్యం గౌడ్, గొట్టే ప్రభాకర్, దారం చంద్రం, పొంచెట్టి తిరుపతి, బాలు, ధర్మపురి శ్రీను తదితరులు శివకృష్ణ ఇంటికి వెళ్లి అందజేశారు.

# మురిపించి ముఖం చాటేసిన వరుణుడు

## నాటుకు సరిపడా నీరు లేక వరుణుడి కోసం ఎదురుచూస్తున్న రైతులు

**గొల్లపల్లి,ప్రభాతవార్త :** నైరుతి రుతుపవనాలు ముందుగా వచ్చినా ఆశించిన స్థాయిలో భారీ వర్షాలు లేకపోవడంతో వరి నార్లు పోసి పెట్టుబడి పెట్టి వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న ఇప్పటి వరకు పంటలకు అవసరమైన మేరకు వర్షాలు పడకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రుతుపవనాలు ముందుగా వచ్చాయని వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని వాతావరణ శాఖ వారు చెప్పడంతో నార్లు పోసిన రైతులు వరుణుడి రాక కోసం ఎదురు చూస్తున్నారు. బావులలో ఉన్న నీరు నారు మడులకే సరిపోతున్నాయని చెపుతున్నారు. నార్లు ఎదిగి నాట్లు వేసే సమయం వరకు బారీ వర్షాలు పడకపోవడంతో బావులలోని భూగర్బ జలాలు అడుగంటి పోయే పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు. అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తున్న జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల వ్యాప్తంగా భారీ వర్షాలు లేక బావులలో నీరు నాట్లు వేయడానికి సరిపోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలో సాగు భూమి 29 వేల ఎకరాలుండగడా అందులో 22 వేల ఎకరాలలో ఆరుతడి పంటలు సాగు చేస్తున్నారు. అరుతడి పంటల అవసరం మేరకు మాత్రమే వర్షం పడింది. ఇప్పటి వరకు భారీ వర్షాలు లేకపోవడంతో బావులలో నీరు నాట్లు వేయడానికి సరిపోవని నాట్లకు సరిపడా వర్షం పడక పోవడంతో రైతులు వరుణుడి కోసం ఎదురు చూస్తున్నారు. నార్లు వేసే సమయంలో నాటు వేయకపోతే పంట దిగుబడి పై ప్రభావం చూపుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# మహాత్మ జ్యోతిబా పూలే బాలికల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే సాబ్

- పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా
- పది, ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ సాదిస్తే లక్ష రూ.నజరాన

మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి



**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను మంగళవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రెండు గంటల పాటుగా పాఠశాలను మొత్తం కలియ తిరిగి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులతో సమావేశమై సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే అధికారులను పిలిపించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో చదువుకొనే విద్యార్థులు ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థులతో పోటి పడి మంచి ర్యాంకులు సాధించాలని కోరారు. పాఠశాలలో కిచెన్ కూడా సందర్శించి విద్యార్థులకు మంచి నాణ్యమైన పౌష్టికాహారం అందిచాలని సిబ్బందికి సూచించారు. ఈ విద్యాసంవత్సరం పది, ఇంటర్ ఫలితాల్లో మన మానకొండూర్ నియోజకవర్గంలోని గురుకుల పాఠశాలలు రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ సాధించిన విద్యార్థులతో పాటుగా ,ఆ క్లాస్ టీచర్లకు ఎమ్మెల్యే సొంతంగా రూ.లక్ష ప్రైజ్ మనీఅందిస్తానని అన్నారు. పాఠశాలలో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకవస్తే వెంటనే వాటిని పరిష్కరిస్తామని అన్నారు. కార్యక్రమంలో స్కూల్ అద్యాపకులు, నాయకులు, విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు తరాన్ని కాపాడేందుకు మొక్కలు నాటాలి

మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**మానకొండూర్, ప్రభాతవార్త:** భవిష్యత్తు తరాన్ని కాపాడేందుకు పర్యావరణ పరిరక్షణకు కాలుష్య నివారణకు తప్పనిసరిగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 75వ వనమహోత్సవం మంగళవారం మానకొండూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై మొక్కరు నాటారు. అనంతరం పాఠశాలలో సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాలకు కాలుష్యం లేని వాతవరణాన్ని అందించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. చెట్లతోనే వాతావరణ కాలుష్యం లేకుండా స్వచ్ఛమైన గాలిని అందిస్తుందని వర్షాలు సమృద్ధిగా కురుస్తాయన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు ఇంట్లో పండ్ల మొక్కలు విధిగా నాటాలని నాటిన మొక్కలను సంరక్షించి భావితరాలకు అందించాలని కోరారు. గ్రామాల్లో అవసరమైన పూల, పండ్ల మొక్కలను అధికారులు అందిస్తారని తెలిపారు. పెరుగుతున్న కాలుష్యంతో మనుషుల జీవన ప్రమాణాలు తగ్గిపోతుందని దాన్ని నివారించాలంటే తప్పకుండా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. వన మహోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చేపడుతుందన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో ప్రజలందరు భాగస్వాములై మొక్కలు నాటి పచ్చని చెట్ల వాతావరణం కలిగే విధంగా కృషిచేయాలని కోరారు. గత ప్రభుత్వంలో లాగా ఎక్కడబడితే అక్కడ మొక్కలు నాటి పెరిగిన చెట్టును మల్లి నరికివేయడం కాకుండా ముందే ప్రణాళికతో చెట్లను నాటాలని ప్రభుత్వం నిర్ణయించిందని ప్రజలకు ఇబ్బందులు కలిగే మొక్కలు నాటకుండా ఉపయెగపడే పండ్ల మొక్కలు, పూలమొక్కలు నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్రాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు కొండ్ర సురేష్, మండల కిసాన్‌సెల్ అధ్యక్షుడు రామిడి తిరుమల్‌రెడ్డి, మర్రి ఓదెలు, రామిడి శ్రీనివాస్‌రెడ్డి, కనకం కుమార్, మల్లికార్జున్, సంపత్, మహేందర్, రమేష్, ఇర్ఫాన్, వాల అంజిత్‌రావు,. సాగర్, సతీష్, ప్రేమ్‌కుమార్, అశోక్, శంకర్, దేవేంద్ర, ఎంపీడీవో రాజేశ్వర్‌రావు, ఎంఈఓ మధుసూదనాచారి, ఏపీఓ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌కు చెందిన విద్యార్థి తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో బంగారు పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వడం పట్ల మంగళవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కరాటే క్రీడ దావనలర ఆత్మరక్షణ పొందవచ్చని, ప్రపంచంలో ప్రత్యేకమైన స్థానం ఉన్నదని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కరాటే క్రీడలో ఎన్నో మార్పులు వస్తున్నాయని ఆ మార్పులనింటిని కూడా విద్యార్థులకు తెలియజేస్తూ అందులో పాల్గొనేలా ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఇందిరా గార్డెన్స్‌లో నిర్వహించినటువంటి రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు పాఠశాలకు చెందినటువంటి పి.శ్రేయన్‌నారాయణ్ 5వ తరగతి అండర్ -9 విభాగంలో కరాటేలోని కుమేటే విభాగంలో బంగారు పతకం, కటా విభాగంలో రజత పతకం గెలుపొందడమే కాకుండా త్వరలో హరియాణాలో నిర్వహించబోయే జాతీయస్థాయి పోటీలకు సైతం ఎంపికవ్వడం చాలా గొప్ప విషయమని హర్షం వ్యక్తం చేస్తూ విజేతకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ కెప్టెన్స్, వైస్ కెప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనీటాట్స్లో వివిధ విభాగాల కెప్టెన్స్, వైస్ కెప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు చాలా అవసరమని, పాఠశాల పరిపాలనలో పాల్గొనవచ్చని, తద్వారా చక్కటి పేరు సాధిస్తామని అన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికై, బాధ్యతల గూర్చి అవగాహన కల్పించడానికై వివిధ విభాగాలకు ఎన్నికలు ప్రజాసామ్య పద్ధతిలో నిర్వహించడం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఎన్నికలను నిర్వహించి అత్యధిక ఓట్లను పొందినవారిని కెప్టెన్స్, వస్ కెప్టెన్‌గా ప్రకటించడం జరుగుతుందని, వారిని పాఠశాలకు సమన్వయ పర్చడానికి ప్రమాణస్వీకారోత్సవం చాలా అట్టహాసంగా నిర్వహించడమే కాకుండా వారు నిర్వర్తించే విధుల గూర్చి తెలిపి చక్కగా అమలు పరుస్తామని, స్నేహపూర్వకంగా ఉంటామని ప్రమాణం చేయించారు. ధృవ హౌస్ కెప్టెన్‌గా పి.సాత్విక్ భరద్వాజ్, వస్ కెప్టెన్ కె.సంప్రీత్ పటేల్, లక్ష్య హౌస్ కెప్టెన్ కె.విశ్వక్ సేనా రెడ్డి, వైస్ కెప్టెన్ బి.అభినవ్, తేజాస్ హౌస్ కెప్టెన్ కె.వేదసంహిత, వైస్ కెప్టెన్ ఎ.సాయినివాస్, నరస్ హౌస్ కెప్టెన్ సిహెచ్.అభిషేక్, వైస్ కెప్టెన్ పి.శర్వాని ఎంపికైన వారందరి చేత ప్రమాణస్వీకారం చేయించి పాఠశాల అభివృద్ధికై తోడ్పాటును అందిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించినటువంటి ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## బ్లూబెల్స్‌లో రక్త పరీక్ష శిబిరం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలోని హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాలలో మంగళవారం పాఠశాల ఆవరణలో ఉచిత రక్త పరీక్ష శిబిరం నిర్వహించారు. 9, 10వ తరగతి విద్యార్థులు జీవశాస్త్ర పాఠ్యాంశంలో భాగంగా రక్త పరీక్షలు నిర్వహించారు. ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులు తల్లిదండ్రులకు బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించి వారి రక్తం ఏ వర్గానికి చెందినదో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జంగ సునీత మనోహర్ రెడ్డి, ఉపాధ్యాయయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దుర్వినియోగమవుతున్న మిషన్ భగీరథ పైపులు

**గొల్లపల్లి,ప్రభాతవార్త :** గత ప్రభుత్వం ఇంటింటికి ప్రజలకు సురక్షితమైన మంచి నీటిని అందించడమే లక్ష్యంగా ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకానికి కొంత మంది తూట్లు పొడుస్తున్నారు.మండలంలోని రంగదామునిపల్లి గ్రామంలో మిషన్ భగీరథకు ఉపయోగించాల్సిన పైపులు కొంత మంది ఇళ్లల్లో దర్శనమిస్తున్నాయి.మిషన్ భగీరథ నీటి సరఫరా కోసం అధికారులు అమర్చిన పైపులు గుట్టు చప్పుడు కాకుండా తెచ్చుకొని కొంత మంది వ్యక్తులు ఇళ్లల్లో దర్జాగా అమర్చుకోవడంతో గ్రామస్తులు పలు రకాల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.దీనిపై అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పైపులు గ్రామం లోనివేనా లేక ఇతర ప్రాంతాల నుండి తెచ్చుకున్నారా అని అధికారులు విచారణ చేపడితేనే కానీ తెలియదని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# కలెక్టరేట్‌లో మహిళా సాధికారత సదస్సు

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్ర బృందం జగిత్యాల కలెక్టరేట్‌లో ఎస్‌బిఐ ఆర్ఎస్ఈటిఐ డిఆర్‌డిఎ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్నటువంటి కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమంలో ఉన్న ఎస్‌హెచ్‌జి మెంబర్స్‌కి అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత గురించి బేటి బచావో బేటి పడావో పథకం గురించి,ఆడపిల్ల చదువు యొక్క ప్రాముఖ్యత గురించి గుడ్‌టచ్ బ్యాడ్ టచ్‌ల గురించి మొబైల్ సోషల్ మీడియా దుష్ప్రభావం గురించి హెల్ప్ లైన్స్ నంబర్స్ 100,112,181,14567,1098 సఖి సేవలు అంగన్వాడీ సేవలు గురించి చట్టం గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో అపర్ణ సాధికారత కేంద్ర డిస్టిక్ మిషన్ కో ఆర్డినేటర్ అశ్విని,అకౌంటెంట్ నరేష్,శైలజ పాల్గొన్నారు.






## తగినంత బడ్జెట్ కేటాయింపులు జరిగేలా చూడండి

- అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర సంబంధాలకు మా మద్దతు ఉంటుంది
- రాష్ట్రానికి కేంద్ర నుంచి నిధులు తీసుకోవడంలో కేంద్రమంత్రిగా మీ పాత్ర కీలకం
- కేంద్ర బండి సంజయ్‌కు లేఖ రాసిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం, ప్రత్యేకంగా కరీంనగర్ పార్లమెంట్ సెగ్మెంట్ కోసం 2024 -2025 ఆర్థిక సంవత్సరానికి వచ్చే బడ్జెట్ సెషన్‌లో తగినంత బడ్జెట్ కేటాయింపులు జరిగేలా చూడాలని కోరుతున్నానని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం లేఖ రాసారు. ముందుగా ఆ లేఖలో కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టినందుకు బండి సంజయ్‌కు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆ లేఖలో ఈ విధ్యంగా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వేగవంతమైన అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర సంబంధాలను మెరుగుపరచడంలో కేంద్ర ప్రభుత్వానికి తమ మద్దతును అందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేశారు. ఈ విషయంలో రాష్ట్ర విభజన సమయంలో మన రాష్ట్రానికి ఇచ్చిన హామీలు, వాగ్దానాలను నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వం నిబద్ధతగా వ్యవహరించాలని, రాష్ట్రానికి కేంద్ర నిధులు తీసుకురావడంలో కేంద్ర మంత్రిగా మీ పాత్ర చాలా కీలకమైందని తెలిపారు. అదేవిధంగా స్కిల్ డెవెలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని, మిడ్ మానేరు, గౌరవెల్లి ప్రాజెక్టు నిర్వాసిత బాధిత కుటుంబాలకు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపన, శాతవాహన విశ్వవిద్యాలయానికి రూ.200ల కోట్లు ఆర్థిక సమాయం అందించడం, కరీంనగర్, తిరుపతి మధ్య రైల్వే మార్గం డబ్లింగ్ వేగవంతం చేయడం, కరీంనగర్, షిర్డీ మధ్య రైల్వే మార్గం డబ్లింగ్‌ను వేగవంతం చేయడం, హుస్నాబాద్‌లో మెడికల్ కళాశాల మంజూరు, కొత్తపల్లి నుంచి జనగాం వరకు జాతీయ రహదారి మంజూరు, సిరిసిల్ల టెక్స్‌టైల్ పార్కు అభివృద్ధి నిధులు మంజూరు, వేములవాడ, కొండగట్టు ఆలయాల అభివృద్ధికి నిధులు, ఎన్ఎల్ఎం, పీఎంఈజీ, ఎన్‌హెచ్ఎం పథకాల కింద తగినంత బడ్జెట్ కేటాయింపు తదితర అంశాలను ఆ లేఖ ద్వారా కేంద్ర మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకుని వచ్చారు. రాబోయే బడ్జెట్ సమావేశాలలో పైన పేర్కొన్న అభివృద్ధి పనులను కార్యరూపం దాల్చేందుకు కరీంనగర్ ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఉపయోగించాలని కోరారు.

## ఊసరవెల్లులే సిగ్గుపడే పరిస్థితి వచ్చింది

-మేయర్ సునీల్ రావు వాఖ్యలను ఖండించిన సుడా చైర్మన్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** మొన్నటి వరకు ఎంపీగా బండి సంజయ్ కుమార్ విఫలమయ్యాడనీ అసమర్థుడనీ కరీంనగర్ పట్టణ అభివృద్ధికి ఒక్క పైసా నిధులు తీసుకురాలేదని, అభివృద్ధిపై అసలు అవగాహనే లేదని మాట్లాడిన మేయర్ సునీల్ రావు ఇప్పుడు పట్టణ అభివృద్ధికి బండి సంజయ్ కుమార్ వందల కోట్లు నిధులు తీసుకు వచ్చిండని మాట్లాడిన తీరుకు ఊసరవెల్లులే సిగ్గుపడే పరిస్థితి వచ్చిందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి మేయర్ సునీల్ రావు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పై గతంలో మాట్లాడిన వీడియోను, ఇప్పుడు మాట్లాడిన వీడియోను చూపించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాలలో విలువలు పాటించాలని, పట్టణ ప్రథమ పౌరుడిగా ప్రజలకు ఆదర్శవంతంగా ఉండాలని రాజకీయాల పేరుతో ఎన్ని అబద్ధాలైన ఆడవచ్చనేది కరెక్ట్ కాదని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు దన్న సింగ్, అబ్దుల్ రహమాన్, షబానా మహమ్మద్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దాసరి నర్సింహా రెడ్డి, పెద్దిగారి తిరుపతి, మహమ్మద్ భారీ, కీర్తి కుమార్, కిరణ్ రెడ్డి, అష్రఫ్, ఖలీల్, నరేష్, జమీల్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాద బాధితులకు పోలీసుల ఆర్థిక సహాయం

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*



హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా సమీపంలో సోమవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో 35మంది చిరు వ్యాపారుల దుకాణాలు అగ్నికి అహుతి కావడంతో వారి రోదనలు పట్టణంలో మిన్నంటాయి. ప్రమాద సంఘటనపై విచారణ జరుపుతున్న హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్‌జీ హుజురాబాద్ డివిజన్ పోలీస్ అధికారుల పక్షాన ప్రమాదంలో నష్టపోయిన ఒక్కొక్క షాపు యజమానికి 3000రూపాయల చొప్పున 30మందికి ఆర్థికంగా సహాకారం అందజేసి, పోలీసులు నిలువెత్తు మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఏసిపి శ్రీనివాస్‌జీ మాట్లాడుతూ సంఘటన జరగడం అత్యంత బాధకరమని, జరిగిన సంఘటనపై ప్రభుత్వానికి నివేదిక ఇస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ప్రమాదాన్ని ఎవరైన కావాలని, సృష్టిస్తే, పట్టణంలోని సీసి కెమెరాల అధారంగా పూర్తిస్థాయి విచారణ చేస్తున్నామని, బాధితులకు భరోసా ఇచ్చారు. ఎవరైన కావాలని చేసినట్లయితే ఎంతటి వారినైన విడిచిపెట్టేది లేదని శ్రీనివాస్‌జీ హెచ్చరించారు. ఆర్థికంగా కృంగిపోకుండా మానవతాదృకృథంతో సబ్ డివిజన్ పోలీసు అధికారుల సహాకారంతో అర్థిక సహాయం అందజేయడం జరిగిందని ఏసిపి శ్రీనివాస్‌జీ తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ సిఐ బొల్లం రమేష్, జమ్మికుంటపట్టణ సిఐ వరంగంటి రవి, రూరల్ సిఐ కిషోర్, పలువురు ఎస్సైలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణ పై కమలాపూర్ మండల పరిషత్ సమావేశం దృష్టి సారించింది

*కమలాపూర్, ప్రభాత వార్త:*



కమలాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో సీజనల్ వ్యాధుల నివారణ చర్యలపై సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు, మెడికల్ సూపరిండెంట్ డా. నరేష్, ఇతర ఆరోగ్య శాఖ అధికారులు, పంచాయతీ అధికారులు, ఆశా వర్కర్లు ఉన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా నివారణ చర్యలు తీసుకోవాల్సిన ప్రాముఖ్యతను డాక్టర్ నరేష్ నొక్కిచెప్పారు. నీరు, గాలి, దోమల ద్వారా వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఎలా నివారించవచ్చో వివరించారు. వ్యాధులు ప్రబలకుండా అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని ఎంపిడివో బాబు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రాల స్థాయిలలో ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాల ఏర్పాటు, జ్వర సర్వేలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం యొక్క ప్రాముఖ్యత కూడా సమావేశంలో చర్చించారు. వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని అధికారులు చర్చించారు. సమావేశంలో వైద్యులు, ఆరోగ్య సహాయకులు, పంచాయతీ అధికారులు, వివిధ అధికారులు పాల్గొన్నారు. వ్యాధుల వ్యాప్తిని నిరోధించడానికి, ప్రజలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడానికి కలిసి పనిచేయడం ప్రాముఖ్యతను అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖానా వైద్యాధికారులు డాక్టర్ శివ కుమార్, డాక్టర్ రాజా హైదర్, డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ మాధవి, డాక్టర్ మౌనిక, డాక్టర్ రేణుక, డాక్టర్ రోహిత్ కుమార్, ఎంపిహెచ్ఈవో రవీందర్, పిహెచ్ఎన్ లీలావతి, హెల్త్ సూపర్‌వైజర్లు విప్లవ కుమార్, అమృత, థామస్, కనకలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్లు ప్రభాకర్, బి. బాబు, పి. రాము, గోవర్ధన్, కమలాపూర్ మండల పంచాయతీ సెక్రటరీలు, కమలాపూర్, ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిస్టర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రుణమాఫీ జీవోను రైతులకు ప్రయోజనకరంగా ఉండేలా సవరించాలి

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



రుణమాఫీ జీవోను రైతులకు ప్రయోజనకరంగా ఉండేలా సవరించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటి సభ్యుడు చెల్పూరి రాములు అన్నారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో మంగళవారం తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు చెల్పూరి రాములు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను విస్మరిస్తూ నేడు జీవోల పేరిట రైతులను అయోమయ పరిస్థితులకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో లో పొందుపరిచిన నిబంధనలను పరిగణనలోకి తీసుకోకుండా, ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీ మేరకు రైతులందరికి రుణమాఫీ వర్తింప చేయాలని కోరారు.

## ఘనంగా బిజెపి జిల్లా నాయకుడు రామకృష్ణ జన్మదిన వేడుకలు

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*



బోయినిపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ 64వ జన్మదినం సందర్భంగా బోయినిపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు కూడా రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ కి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని, సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎడపల్లి పరశురాములు, బిజెపి చొప్పదండి నియోజకవర్గం చారి, బిజెపి సీనియర్ నాయకులు క్యాతం తిరుపతి రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు బోగోజి గంగాధర్, చారీ, మారం ఉపేందర్, తుమ్మన కిరణ్ కుమార్, బోటుకు తిరుపతి, బోయిని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఆషాఢా గుప్త వారహి నవరాత్రులు

*చొప్పదండి ప్రభాతవార్త:*

చొప్పదండి పట్టణంలో గల శ్రీ రాజశ్యామలా పూజ పీఠములో గత నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఆషాడ గుప్త వారాహి నవరాత్రులు ముగిసాయి. పీఠ వ్యవస్థాపకులు విద్యోపాసాకులు బ్రహ్మశ్రీ పోలోఝు చరణాచార్యులు అత్యంత వైభవంగా మహావారహీ రూపంలో పూజలను అందుకున్నది. చివరి రోజున అమ్మవారికి వారహి స్నాపన మూలమంత్ర అనుష్టానం, వారహీ విద్యా పారాయణములు, వారహీ ఆవరణార్చన సహస్ర నామర్చన, వారిహీ విద్యా హోమం, దశ వారాహి హోమము, నీరాజన మంత్ర పుష్పములు, దర్బారు సేవా నిర్వహించారు. స్త్రీలు లలితా పారాయణం చేయగా అనంతరం ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పురప్రముఖులు భక్తులు పాల్గొన్నారు.




## వేములవాడలో ప్రతాప రామకృష్ణ జన్మదిన వేడుకలు

*వేములవాడ టౌన్, ప్రభాత వార్త:*



రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ జన్మదినం సందర్భంగా పలువురు నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్‌సి మోర్చా అధ్యక్షులు సంటి మహేష్ ఆధ్వర్యంలో ప్రతాప రామకృష్ణ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం బుద్ధ విగ్రహాన్ని ఆయనకు బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, రేగుల మల్లిఖార్జున్, కుమ్మరి శంకర్, గోపు బాలరాజు, రాపల్లి శ్రీధర్, పిన్నింటి హన్మండ్లు, సగ్గు రాహుల్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్ వాడీ బాట కార్యక్రమంలో భాగంగా గూడూరులో అంగన్ వాడీ ర్యాలీ

*కమలాపూర్, ప్రభాత వార్త:*



కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీలు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రేణుక నాయకత్వం వహించి చిన్నారులు, తల్లిదండ్రులకు అంగన్‌వాడీ కేంద్రాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని సూపర్‌వైజర్, ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రేణుక, అంగన్‌వాడీ టీచర్స్ శారద, పద్మ, కోమల, ఆయాలు, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

## రిలయన్స్ జియో ఉద్యోగులు మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*కమలాపూర్, ప్రభాత వార్త:*

స్వర్గీయ ముండెద్దుల శ్రీకాంత్ కుటుంబానికి సీనియర్ మేనేజర్ పోతిరెడ్డి నవీన్, సహచరులు రూ. 1,05,500 విరాళం అందించారు. కమలాపూర్ మండలం ఉప్పల్ కి చెందిన జియో కంపెనీలో కాంట్రాక్ట్ టెక్నిషియన్ గా పనిచేస్తున్న దివంగత ముండెద్దుల శ్రీకాంత్ ఇటీవల బ్లడ్ క్యాన్సర్ తో మరణించారు. శ్రీకాంత్ కుటుంబానికి రిలయన్స్ జియో సీనియర్ మేనేజర్ పోతిరెడ్డి నవీన్ నేతృత్వంలో ఉద్యోగులు ఆర్థిక సహాయం అందించారు. ఈ బృందం రూ. 1,05,500ను విరాళంగా అందించారు. ఇతరులకు ఆదర్శంగా నిలిచిన పోతిరెడ్డి నవీన్, ఆయన బృందం దాతృత్వాన్ని స్థానికులు కొనియాడారు. కృష్ణం రాజు, శ్రావణ్, సూపర్‌వైజర్ మణికంఠ, హరీష్ తో సహా జియో ఉద్యోగుల సమక్షంలో కుటుంబానికి విరాళాన్ని అందజేశారు. తమకు అవసరమైన సమయంలో సకాలంలో ఆదుకున్న పోతిరెడ్డి నవీన్, అతని బృందానికి మృతుల కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సమాజం ఈ సంజ్ఞను మానవత్వం, సంఘీభావానికి ప్రకాశించే ఉదాహరణంగా కొనియాడింది.

## ఈ నెల 21న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు

**- ఆల్ ఇండియా అంబేద్కర్ యవజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 21న శిక్షణ తరగతులను పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యవజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, సీనియర్ జర్నలిస్ట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్ తెలిపారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, అణగారిన వర్గాలను చైతన్యవంతం చేసి, వారిని ఆర్థికంగా, సామాజికంగా, విద్యా పరంగా, సాంస్కృతికంగా, రాజకీ యంగా ఎదిగించాలన్న సదుద్దేశ్యంతో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు. ఈ శిక్షణ తరగతులకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మినారాయణ, రేణిగుంట్ల ప్రవీణ్, పెద్దపల్లి డిసిపి చేతన, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు ఎస్.వరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్, బహుజన సేన వ్యవస్థాపక అధ్యక్షులు, హైకోర్టు అడ్వకేట్ కదిరే కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరవుతారని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు గొట్ల లింగయ్య, ఇండిపెల్లి రవీందర్ కుమార్, మేకల సురేష్, కట్కూరి సందీప్, బోసెల్లి నారాయణ, దాసరి రామస్వామి, సుద్దాల సురేష్, పెరిక శంకర్ తదితరులున్నారు.



## నగర అభివృద్ధికి ఎమ్మెల్యేకు సహకరించాలి

**- రామగుండం నియోజక వర్గ ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

నగర అభివృద్ధికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు సహకరించాలని, అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదని రామగుండం నియోజక వర్గ ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ అన్నారు. మంగళవారం యూనియన్ కార్యాలయం వద్ద నాయకులు మాట్లాడారు. అభివృద్ధి పనులకు యూనియన్ తరుపున సంపూర్ణ మద్దతు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుంటే మాకిక రాజకీయ భవిష్యత్ ఉండదనే కొందరు అవకాశవాద రాజకీయ నాయకులు ఏనాడూ ఇక్కడి అభివృద్ధిని పట్టించుకోని వారు కుట్రలు చేస్తున్నారని అన్నారు. జిల్లా అయ్యేందుకు అన్ని రకాల సౌకర్యాలున్న ఈ ప్రాంతాన్ని గత ప్రభుత్వం బొందల గడ్డగా మార్చిందని అన్నారు. గడిచిన 30 ఏళ్ల నుంచి తన శక్తికి మించి ఎన్నో కార్యక్రమాలు చేసుకుంటూ ప్రజల సంక్షేమం కోంస పరితపిస్తున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పోరాటాన్ని గమనించి, ప్రజలు గెలిపిస్తే అది జీర్ణించుకోలేక అభివృద్ధిని అడ్డుకుంటున్నారని, లక్ష్మినగర్ ప్రధాన వ్యాపార కేంద్రాన్ని విస్తరించడానికి తీసుకున్న నిర్ణయాన్ని వ్యాపారస్తులు, ప్రజలు హర్షిస్తుంటే ఈ విధమైన అభివృద్ధి జరిగితే తమకిక రాజకీయ భవిష్యత్ ఉండదని కొందరు బిఆర్ఎస్ నాయకులు అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని, కార్మిక కుటుంబాలను తప్పుదోవ పట్టిస్తూ వారి పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. వారి కుట్రలను నమ్మే పరిస్థితిలో కార్మిక కుటుంబాలు లేవని అన్నారు.




## జులై 18 నుంచి ఆగస్టు 5 వరకు డీఎస్సీ పరీక్షల నిర్వహణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో ఉపాధ్యాయ నియామకాల కోసం నిర్వహించే డీఎస్సీ 2024 పరీక్షలను జులై 18 నుంచి ఆగస్టు 5 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డీఎస్సీ పరీక్షకు ఉమ్మడి జిల్లా నుంచి 7150 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, వీరి కోసం 3 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, మొదటిసారిగా కంప్యూటర్ ఆధారిత ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్న ఈ పరీక్ష మొటది విడత ఉదయం 9గంటల నుంచి 11.30గంటల వరకు, రెండవ విడత మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు ఉంటాయని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు రెండు గంటల ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, నిర్ణీత సమయానికి గంటన్నరముందు నుంచి లోపలికి అనుమతిస్తారని, 10 నిమిషాల ముందు గేట్లు మూసివేయడం జరుగుతుందని, అభ్యర్థులు తప్పనిసరిగా తమ హాల్ టికెట్‌తోపాటు ప్రభుత్వ గుర్తింపు కార్డు, బాల్ పాయింట్ పెన్ను వెంట తెచ్చుకోవాలని, గడియారాలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు, నిబంధనల్లో పేర్కొన్నవి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబడవని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నిరుద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిశీలించాలి

**- గ్రూప్ 2, 3 పరీక్షలను వాయిదా వేయాలి**


**- డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

నిరుద్యోగుల పట్ల నిరంకుశంగా వ్యవహరించకుండా వారి డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిశీలించాలని, అదేవిధంగా గ్రూప్ 2, 3 పరీక్షలను వాయిదా వేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్‌డిమాండ్ చేశారు. భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా మహాసభలో రెండవ రోజు జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రూప్ 2, 3 పరీక్షల మధ్య అభ్యర్థులకు ఎక్కువ సమయం లేకపోవడం వల్ల వారు మానసికంగా ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందని, వారి అభ్యర్థలను పరిగణలోకి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని, నిరుద్యోగులు అందరికీ కూడా న్యాయం చేసే విధంగా ఆలోచించాలని అన్నారు. రెండు రోజులు జరిగిన జిల్లా మహాసభల్లో గత కార్యక్రమాలన్నింటిని సమీక్షించుకొని, భవిష్యత్‌లో జిల్లా వ్యాప్తంగా కూడా సంఘాన్ని మరింత బలోపేతం చేసే విధంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎన్నికైన కమిటీలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా మొగిలిచర్ల సురేష్, కొంటు సాగర్, జిల్లా సహాయ కార్యదర్శులుగా చంద్రగిరి కృష్ణ కుమార్, అట్ల శివ కుమార్, అంబాల శంకర్, ఉపాధ్యక్షులుగా గోరెంకల సురేష్, శ్రీనివాస్ యాదవ్, కల్పన, పూర్ణ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మహేశ్వరీ, రాష్ట్ర ఉమెన్స్ కమిటీ కన్వీనర్ శైలజ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సందీప్ తదితరులున్నారు.




# పెద్దపల్లి వార్త



పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## కాట్నపల్లిలో వ్యక్తికి డెంగ్యూ పాజిటివ్

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి డెంగ్యూ పాజిటివ్ నిర్ధారణ అయింది. హైదరాబాద్‌లో కారు డ్రైవర్‌గా పని చేస్తున్న వ్యక్తి ఇటీవల తన బంధువు కాట్నపల్లిలో చనిపోగా వచ్చాడు. రెండు రోజుల క్రితం సదరు వ్యక్తికి జ్వరం రాగా, సుల్తానాబాద్ ప్రభుత్వ



ఆసుపత్రిలో అడ్మిట్ కావడంతో సోమవారం రక్త పరీక్షలు నిర్వహించగా, డెంగ్యూ పాజిటివ్‌గా నిర్ధారించారు. మంగళవారం గర్రెపల్లి పిహెచ్‌సి వైద్యుడు అనుదీప్, సుల్తానాబాద్ ఎంపిడిఓ దివ్య దర్శన రావు ఆధ్వర్యంలో ఇండ్లలో పైరంత్రం స్ప్రే, డ్రైనేజీలో అబేట్ స్ప్రే, క్లోరినేషన్, ఫాగింగ్ చేశారు. వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే చేసి, నీటి నిలువలు తీయించారు. జ్వరాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు తెలిపి, జ్వరంతోబాధ పడుతున్న వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరహా, వైద్య సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో ప్రభుత్వ వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దీని ద్వారా సీజనల్ వ్యాధులను నియంత్రించవచ్చని జిల్లా మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ సైకాలజిస్ట్ డాక్టర్ మధూకర్ రెడ్డి, హెల్త్ ఎడ్యూకేటర్ డాక్టర్ ఎ.మధుసూదన్‌లు తెలిపారు. మంగళవారం స్థానిక



సమీకృత బాలికల వసతి గృహంలో ఎస్సీ, బిసి వసతి గృహాల్లోని 4వ తరగతి సిబ్బందికి ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు, వృత్తి నిబంధనలపై అవగాహన కల్పించారు. హాస్టల్ ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచడం ద్వారా పిల్లలు సీజనల్ వ్యాధుల భారీన పడకుండా రక్షించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఎం.నాగలైశ్వర్, బిసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి, ఎస్ఎస్‌డబ్ల్యూఓ విజయపాల్ రెడ్డి, ఎబిసిడిఓ వినోద్, సంక్షేమాధికారులు, ఎస్సీ,బిసి వసతి గృహాల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# పేద విద్యార్థుల ఉన్నత చదువులకు తనవంతుగా కృషిచేస్తా

విద్యార్థిని అక్షయను అభినందించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ నియోజకవర్గంలోని నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువులకు తమవంతుగా ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తానని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. మానకొండూర్ మండల పరిధిలోని రంగపేట-పోచంపల్లి గ్రామ ఆదర్శ పాఠశాలలో 2024 సంవత్సరం 10వ తరగతిలో ఉత్తీర్ణులైన ఐటీఐ బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థిని కుందేళ్ల అక్షయను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శాలువా కప్పి ఘనంగా సన్మానం చేసి అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మానకొండూర్ గ్రామానికి చెందిన కుందేళ్ల అనిత,శ్రీనివాస్ దంపతులకు ముగ్గురు కూతుర్లు. ఆముగ్గురు కూతుర్లు కూడా పోచంపల్లి ఆదర్శ పాఠశాలలోనే చదువుతూ బాసర ట్రిబుల్ ఐటీలో సీటు సాధించడం గొప్ప విషయమన్నారు. అక్షయ ఉన్నత చదువుల కోసం తనవంతుగా ఆర్థిక సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. నిరుపేద కుటుంబానికి చెందిన అక్షయ తల్లిదండ్రులు తల్లి కూలిపని, తండ్రి రైస్‌మిల్లులో ఆపరేటర్‌గా పనిచేస్తూ ముగ్గురు కూతుర్లను చదివిస్తూ, కుటుంబాన్ని పోషించుకుంటున్నాడని తెలిపారు. తల్లిదండ్రుల కష్టాన్ని



పిల్లలు దృష్టిలో పెట్టుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. పిల్లలు ఉన్నత చదువుల చదివే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. ఉన్నత చదువులతోనే కుటుంబం ఆర్థిక అభివృద్ధి చెందుతున్నారు. చదువుకున్న వ్యక్తిని సమాజం గొప్పగా గౌరవిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి గసిగంటి సంపత్, మండల కాంగ్రెస్ నాయకులు గోశెట్టి సత్యం, మల్లేశం, జడల రమేష్, గుడాల మహేందర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## మృతుని కుటుంబానికి కౌన్సిలర్ కొట్టె అశోక్ ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణానికి చెందిన బుర్ర రాజు గత కొద్ది రోజుల క్రిందట మృతి చెందగా ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో ఉండడంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చొప్పదండి పట్టణ 1వ వార్డు కౌన్సిలర్ కొట్టె అశోక్ చలించి ఆ కుటుంబానికి ఆర్థిక చేయూతను అందించారు. ఈ మేరకు ఐదువేల రూపాయల నగదును అందజేశారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతునికి భార్య ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారని ఆ కుటుంబం చాలా నిరుపేద కుటుంబమని దాతలు ముందుకు వచ్చి ఆర్థిక చేయూతను అందించి ఆదుకోవాలని ఆయన కోరారు.

## బాసర ట్రిపుల్ ఐటికి ఎంపికైన విద్యార్థిని అభినందించిన తిప్పర్తి శ్రీనివాస్

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని వీణాధర హైస్కూల్‌కు చెందిన హర్షవర్ధన్ అనే విద్యార్థి పదవ తరగతి వార్షిక పరీక్షలలో పది జిపిఏ సాధించి తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన బాసర ట్రిపుల్ ఐటికి ఎంపిక కావడంతో పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ ఆ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యాన్ని ప్రణాళికను ఏర్పరుచుకుని లక్ష్య సాధనలో కృషి చేస్తే విజయం వారికి బానిస అవుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి తమ పాఠశాలలో చదువుకున్న ఎందరో విద్యార్థులు నిజ జీవితంలో



స్థిరపడి ఉపాధ్యాయుల తల్లిదండ్రుల కలను సాకారం చేయడం గర్వంగా ఉందని అన్నారు. ప్రతి విద్యార్థిని మానసిక సామర్థ్యాలను అంచనా వేసుకుని తమ ఉపాధ్యాయ బృందం విద్యాబోధన చేస్తుందని అన్నారు. అందుకే ప్రతియేటా తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి ప్రతిభ పాటవ పోటీలలో పాల్గొని ఎన్నో పథకాలను సాధించారని అన్నారు. ట్రిపుల్‌ఐటికి హర్షవర్ధన్ ఎంపిక కావడం అభినందనీయమని తెలిపారు.

## మంత్రి పొన్నంకు కృతజ్ఞతలు తెలిపిన తాళ్లపల్లిశ్రీనివాస్ గౌడ్

చొప్పదండి ప్రభాతవార్త:

గీతా కార్మికులు తాటి ఈత చెట్లు ఎక్కి ప్రమాద బారిన పడకుండా ఉండటానికి కాటమయ రక్షణ కవచం మోకులు ఉచితంగా పంపిణీ చేస్తున్న రాష్ట్ర రవాణా శాఖ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లిశ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గీతా కార్మికులు ఎన్నో సంవత్సరాల నుండి చేసిన పోరాట ఫలితంగా ఈరోజు కరీంనగర్ గౌడ ముద్దుబిడ్డ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, గౌడన్నల కోసం కాటమయ రక్షణ కవచం మోకులు ఉచితంగా పంపిణీ చేయడం హర్షనియమన్నారు. రానున్న రోజులలో



తెలంగాణ జిల్లాల మొత్తం గీత కార్మికులకు అందించనున్నమని అన్నారు. ఈ రక్షణ కవచం వలన భవిష్యత్తులో గీతా కార్మికులకు ప్రమాదాలు జరగవని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గీతా కార్మికుల కోసం గతంలో ఎన్నో ప్రభుత్వ పథకాలు మంజూరు చేసారని తెలిపారు. ముఖ్యంగా గీతా కార్మికులకు 50 సంవత్సరాలకే ఫించన్ ఇచ్చారని ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి ఇచ్చేందుకు జిఒ కూడా ఇచ్చారని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రభుత్వం గీతా కార్మికులను ఆదుకుంటుందని ఆశాభవం వ్యక్తం చేశారు.

## కుక్కల,కోతుల సమస్య పరిష్కరించాలని ప్రజాదర్బార్‌లో వినతి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని 9వ వార్డులో కుక్కలు,కోతులు అధికంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సమస్యను పరిష్కరించాలని జగిత్యాల మున్సిపల్‌లో ప్రజాదర్బార్‌లో మంగళవారం వినతిపత్రం అందజేసిన 9వ వార్డు బిజెపి నాయకురాలు గద్దల లక్ష్మి,కవిత మమత సింగం పద్మ పాల్గొన్నారు.


## ఘనంగా మాజీ జడ్పీటీసీ శేఖర్‌గౌడ్ జన్మదిన వేడుకలు

**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ మండలం బిఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్ జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో పల్లెమీద బస్టాండ్ వద్ద మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల మధు ఆధ్వర్యంలో కేక్ కటచేసి స్వీట్లు పంపిణీ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం బాలుర వసతి గృహంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, పిట్టల మధు మాట్లాడుతూ తాళ్లపల్ల శేఖర్‌గౌడ్ రాజకీయ జీవితం గ్రామ ఎంపిటీసీగా, ఎంపిపీ, సర్పంచ్, జడ్పీటీసీగా 25ఏళ్లుగా మండల ప్రజలకు ఎంతో సేవలందించాలరని తెలిపారు. రాబోయే రోజుల్లో శేఖర్‌గౌడ్ ప్రజల ఆశీస్సులతో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని, అలాగే ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ సొసైటీ చైర్మన్ నల్ల గోవిందరెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు శాతరాజు యాదగిరి, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, గోపు ఈశ్వర్‌రెడ్డి, నామాల శ్రీనివాస్, పిండి సందీప్, బోడ రాజశేఖర్, అడప శ్రీనివాస్, గడ్డి గణేష్, నెల్లి మురళి, దండబోయిన శేఖర్, అమరుల్లా ఖాన్, సంపత్‌రెడ్డి, కేమసారపు కుమార్, మహేష్, బొల్లం అనిల్, బాలంకి మలేశం, గొపగాని నవీన్‌గౌడ్, నెల్లి శంకర్, రత్నం, ప్రవీణ్, కూన రమేష్, మునగల్ల ప్రవీణ్, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



## వెంకటస్వామిని పరామర్శించిన మాల మహనాడు నాయకులు

చొప్పదండి ప్రభాతవార్త:



సీనియర్ పాత్రికేయులు మాలమహానాడు నాయకులు కొరివి వెంకటస్వామి అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలియడంతో మాలమహానాడు నాయకులు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ మేరకు గత కొద్ది కాలంగా కొరివి వెంకటస్వామి పక్షవాతంతో బాధపడుతూ ఉండగా కాలుజారి పడిపోవడంతో కాలు శిలమండ వద్ద కాలు విరగడంతో ఆపరేషన్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయన స్వగ్రామం తాడికల్ వెళ్లి మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి తాళ్లపల్లి వెంకన్న, దళిత ఉద్యోగ సంఘాల నాయకులు కొంపెల్లి శశిదర్, బూర్ల మొగిళి, ఆయనను పరామర్శించారు. త్వరగా కోలుకుని సమాజానికి సేవలు అందించాలని కోరారు. ఆయన పత్రిక రంగానికి, మాల మహానాడుకు అందించిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కొరివి ఉదయ్, సోల్లు గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## మొహర్రం సందర్భంగా వేసిన పులి వేషదారులు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



మొహర్రం పండుగను పురస్కరించుకొని పులి వేషాలు వేసి మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తుంది. మంగళవారం ఉదయం జనగణమన గీతం వస్తున్న సమయంలో అదే దారి గుండా వస్తున్న పులి వేషదారులు అక్కడే నిలుచుండి జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తూ నిత్య జనగణమన కార్యక్రమంలో పాల్గొన్నారు. పులి వేషదారుల దేశభక్తిని చూసి పట్టణ ప్రజలు అభినందించారు.

## కొండగట్టు అంజన్న సన్నిధిలో పలువురు జడ్జీల పూజలు

**మల్యాల, ప్రభాత వార్త:**

పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని మంగళవారం పలువురు జడ్జీలు వచ్చి దర్శించుకున్నారు. సిద్ధిపేట జూనియర్ సివిల్ జడ్జీ



చందన, మల్కాజ్‌గిరి సీనియర్ సివిల్ జడ్జీ జీవి మహేష్ నాథ్ లు శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. అంతేకాకుండా ఎవరెస్ట్ శిఖరాన్ని అవరోదించిన హుస్నాబాద్ కు చెందిన పూర్ణ కూడా శ్రీ స్వామివారిని దర్శించుకునేందుకు రాగా ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ స్వామివారి తీర్ధ ప్రసాదం అందించి సత్కరించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం పంపించిన చొప్పదండి ఎమ్మెల్యే

**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండల కేంద్రంలో మొహర్రం వేడుకల సందర్భంగా పులివేశం వేసిన అనంతరం ఛాతి నొప్పి వచ్చి గుండె నొప్పి పెడుతూ మృతి చెందిన బెక్కం లక్ష్మణ్ అనే యువకుడు మృతి చెందిన సంఘటన తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తమ సంతాపం తెలుపుతూ మంగళవారం బాధిత కుటుంబానికి రూ. 5వేల రూపాయలను స్థానిక కాంగ్రెస్ నాయకులకు పంపించగా ఈ మేరకు వారు మృతుని కుటుంబీకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, దారం ఆదిరెడ్డి, మ్యాక లక్ష్మణ్, ఆగంతం వంశీ, శనిగరపు తిరుపతి, బండి రవి, లక్ష్మణాచారి, సురేష్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సీనియర్ పాత్రికేయుడు వెంకట స్వామి

**శంకరపట్నం, ప్రభాత వార్త:**

శంకరపట్నం మండలంలోని తాడికల్ గ్రామానికి చెందిన కొరిమి



వెంకటస్వామి సీనియర్ పాత్రికేయుడు సామాజిక కార్యకర్త ఇటీవల ప్రమాదవశాత్తు జారిపడి కాలు విరిగింది. మంగళవారం సమాచారం తెలుసుకున్న మాల మహానాడు నాయకులు రాష్ట్ర కార్యదర్శి తాళ్ళపల్లి వెంకన్న, జర్నలిస్ట్ నాయకుడు సంభోజి శేఖర్, దళిత ఉద్యోగ సంఘాల నాయకులు కొంపెల్లి శశిధర్, కొరిమి ఉదయ్, సొల్లు గోవర్ధన్ పరామర్శించారు.

## అమ్మమాట- అంగన్‌వాడీ బాట కార్యక్రమం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

పట్టణంలోని బీజే కాలనీ-1లోని అంగన్‌వాడీ కేంద్రంలో అమ్మమాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో మంగళవారం ఏఎల్‌ఎంఎస్‌సీ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా అంగన్‌వాడీ కేంద్రాలను మార్చడం, పూర్వ ప్రాథమిక కార్యక్రమాలు, 3నుండి 6సంవత్సరాల పిల్లలకు సమగ్రాభివృద్ధికి తోడ్పడే విధంగా ప్రీ స్కూల్ కార్యక్రమాలను సంభాషణ, మంచి అలవాట్లు, ఆట, పాట, కథ, సృజనాత్మకత, శాస్త్రీయ పరిజ్ఞానం వంటి అంశాల ద్వారా ప్రత్యక్ష, అనుభవాల ద్వారా వారికి నేర్పడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రేమలత, అంగన్‌వాడీ జులేఖ, ఏఎన్ఎం, రజిత, ఆయా లక్ష్మీ, తల్లులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండలంలో వివిధ గ్రామాలకు చెందిన 18 మందికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



చింతపంటి రామస్వామి, మాజీ జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్‌తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఈ చెక్కులు ఆగిపోవడం జరిగిందని అన్నారు. స్థానిక ఎమె ్మల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకొని ఈ చెక్కులను మంజూరు చేయించారని అన్నారు. వీటితోపాటు చాలా మందికి ఎల్ఓసిలను కూడా ఇప్పించడం జరిగిందని అన్నారు. ఇటు ఆరోగ్యం, అటు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం గౌడ్, దారం చంద్రం, దేవస్వామి, ధర్మపురి శ్రీనివాస్, ప్రసాద్ తదితరులున్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల కమిటి ఎంపిక

**పాలకుర్తి, ప్రభాత వార్త:**

ఎమ్మార్పీఎస్ పాలకుర్తి మండల కమిటిని మంగళవారం జీడి నగర్ లో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అధ్యక్షులుగా మడిపల్లి సంజీవ్, ప్రధాన కార్యదర్శిగా ఎల్కటూరి లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా నిరువట్ల అశోక్, కార్యదర్శిగా చలిగంటి అరవింద్, ప్రచార కార్యదర్శిగా రేణిగడుంట్ల సతీష్ లను ఎన్నుకున్నారు.

## నామినేటేడ్ పదవుల్లో మాదిగలకు అవకాశం కల్పించాలి

**పాలకుర్తి, ప్రభాత వార్త:**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి మాదిగ జాతి తో పాటు 59 ఉప కులాలు సహకరించాలని, ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తెరిగి ముందుకు సాగాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోంఢ్ర శంకర్ మాదిగ పేర్కొన్నారు. మంగళవారం పాలకుర్తి మండలం జీడి నగర్ గ్రామపంచాయతీలో జరిగిన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటి నూతన కార్యవర్గం ఎంపిక సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టీఆర్ఎస్ పార్టీ మాదిగలకు తీరని అన్యాయం చేసిందని, కేవలం ఒక వర్గానికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చిందని ఆయన ఆరోపించారు. అలాంటి నిరంకుశ పక్షపాత ప్రభుత్వాన్ని పడగొట్టడానికి మాదిగ జాతి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్ధతు ఇచ్చిందని, ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తించుకోవాలని శంకర్ మాదిగ పేర్కొన్నారు. మాదిగలకు నామినేటేడ్ పదవుల్లో అవకాశాన్ని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే మాదిగ జాతికి న్యాయం జరిగే విధంగా బిజెపి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి మాదిగలకు న్యాయం చేసి కాంగ్రెస్ పార్టీ మాదిగలకు కృతజ్ఞత చూపాలని ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా భువనగిరిలో జరిగే రాష్ట్ర సమావేశాలకు జిల్లా నలుమూలల నుండి మాదిగలందరూ కదిలి రావాలని, అలాగే ఆగస్టులో న్యూఢీల్లీలో చేపట్టబోయే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి భువనగిరిలో జరిగే సమావేశంలో చర్చించడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోంఢ్ర శంకర్ మాదిగ అన్నారు. అనంతరం ఆయన ఎమ్మార్పీఎస్ మండల కమిటిని ఎంపిక చేశారు.




## బాధిత కుటుంబానికి పరామర్శ

**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండలం రామన్నపేట గ్రామానికి చెందిన పత్తిపాక లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మంగళవారం



చందుర్తి మాజీ జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చి మనోధైర్యాన్ని ఇచ్చారు. నాగం కుమార్ వెంట నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ ఉన్నారు.

## ఘనంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ జన్మదిన వేడుకలు

**వేములవాడ, ప్రభాతవార్త.**

రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ జన్మదిన వేడుకలను వేములవాడ పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన నివాసం వద్ద కేక్ కట్ చేసి సంబురాలు జరిపారు. శుభాకాంక్షలు తెలిపేందుకు జిల్లాలోని బిజెపి శ్రేణులు భారీగా తరలి రావడంతో కోలాహలం నెలకొంది. కేంద్ర హోం శాఖఖ సహాయ మంత్రి బండి సంజయ్ చరవాణి ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు కుమ్మరి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ మాట్లాడుతూ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రతాప రామకృష్ణ నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని దేవున్ని కోరుకున్నామని చెప్పారు. ఆయన నాయకత్వంలో జిల్లాలో బిజెపిని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గోపు బాలరాజు, పట్టణ అధ్యక్షుడు సంతోష్‌బాబు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.




## చందుర్తిలో బిజెపి జిల్లా అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**చందుర్తి, ప్రభాతవార్త.**

రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ జన్మదిన వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు పొంచెట్టి రాకేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బిజెపి పార్టీని బలోపేతం చేయడానికి రామకృష్ణ ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిరం తిరుపతి, పెరుగ గంగరాజు, బండెల వెంకటేశం, గడికొప్పుల జీవన్, అంబాల శ్రీకాంత్, చింతకుంట సాగర్, మార్త రాజు, మెంగని రాజేందర్, పంచరుపుల దివ్యాసాగర్, మోతుకుపల్లి తిరుపతి, బొల్లు గంగాధర్ తదితరులున్నారు.



# ప్రజలకు అందుబాటులో మున్సిపాలిటి ఉండాలి

## - మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త

ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మున్సిపాలిటిలు ఉండాలని పట్టణ శివారులో ఉండకూడదని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదు అన్నారు. మంగళవారం పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల



సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథని పట్టణ నడిబొడ్డులో ప్రజలకు అందుబాటులో ఉన్న మున్సిపాలిటి భవనాన్ని కాదని ప్రజలకు దూరంగా కొత్త భవనాన్ని నిర్మించటం వెనుక అంతర్యమేమిటని ఆయన అన్నారు. మున్సిపాలిటితో ప్రజలకు నిత్యం సంబందాలు ఉంటాయని వృద్దులు సైతం నడిచి వెళ్లేవిధంగా మున్సిపాలిటిలను నిర్మిస్తారుని మంథనిలో మాత్రం మున్సిపాలిటిని పట ్టణం బయట నిర్మాణం చేయటానికి ప్రస్తుత పాలకవర్గం నిర్ణయం తీసుకోవటం విడ్డూరమన్నారు. మంథని పట్టణానికి సంబంధం లేని వ్యక్తులు చైర్‌పర ్సన్‌గా ఉంటే ఇలాగే ఉంటుందని దీని విషయంలో ప్రజలు స్పందించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, కౌన్సిలర్లు కాయిత సమ్మయ్య, గర్రెపల్లి సత్యనారాయణ, రాజుగౌడ్, సెగ్గెం రాజేష్, తగరం శంకర్‌లాల్, గొబ్బూరి వంశీరాజ్, మాచిడి సత్యనారాయణగౌడ్ పాల్గొన్నారు.

# మంథని వోపా నూతన కార్యవర్గం ఎన్నిక

మంథని - ప్రభాతవార్త

విశ్వబ్రాహ్మణ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ మంథని మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా తంగెళ్లపల్లి మదూకర్, అధ్యక్షునిగా కొమురోజు శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా ముల్కల రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా బోనాల రవిందర్, కోశాధికారిగా మియపురం



సదాశివ్, సహాయకార్యదర్శిగా గుండోజు భాస్కర్, ప్రధాన సలహాదారునిగా కొండపర్తి దశరథం, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వడ్లూరి రాఘవాచారి, కార్యవర్గ సభ్యులుగా కనపర్తి సత్యనారాయణ, కొమురోజు మారుతి, కొమురోజు చంద్రమోహన్, లింగన్నపేట సత్యనారాయణ, రావుల తిరుమల్, లింగన్నపేట కృష్ణ, బిబ్బర హరిప్రసాద్, మియపురం శ్రీనివాస్, గుండోజు సత్యనారాయణ ఎన్నికైనారు. నూతన కార్యవర్గానికి పలువురు అభినందనలు తెలిపారు.

# వికలాంగుల సహాకార సంస్థ చైర్మన్‌ను అభినందించిన ఇనుముల

మంథని - ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సహాకార సంస్థ చైర్మన్‌గా భాధ్యతలు స్వీకరించిన ముత్తినేని వీరయ్యను మంగళవారం జాతీయ వికలాంగుల నెట్‌వర్క్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ న్యాయవాది ఇనుముల సతీష్ అభినందించారు. హైదరాబాద్‌లోని వికలాంగుల కార్యాలయాల కాంప్లెక్సులోని పదవీ భాద్యతలు స్వీకరించిన ముత్తినేని వీరయ్యను పూల బోకే శాలువాతో సన్మానించారు. ముత్తినేని వీరయ్య ఆధ్వర్యంలో రాష్టంలోని వికలాంగుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఈ సందర్బంగా ఇనుముల సతీష్ పేర్కొన్నారు. సతీష్‌వెంట జాతీయ వికలాంగుల నెట్‌వర్క్ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కలెక్టర్‌ల సదస్సులో పాల్గొన్న జిల్లా మంత్రి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సచివాలయంలో







నిర్వహించిన జిల్లా కలెక్టర్‌ల సదస్సులో రాష్ట్ర ఐటి పరిశ్రమల, శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సదస్సులో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.

# కోరుట్లలో వన మహోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని విలీన గ్రామమైన యెకీన్‌పూర్ గ్రామంలోని సాయిబాబా మందిరంలోని సమీపంలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు.



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా టెకోమ, వేప, కానుగ, గుల్మోర్ వంటి మొక్కలు నాటి రక్షణ కోసం ట్రీగార్డ్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య, మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతిలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఈ వన మహోత్సవం కార్యక్రమంను ఒక బాధ్యతగా స్వీకరించి మొక్కలు నాటి, వాటిని సంరక్షణకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బద్ది సుజాత, పలు వార్డుల కౌన్సిలర్లు, నాయకులు, సిబ ్బంది పాల్గొన్నారు.

# సీయం సహాయ నిధి చెక్కు అందజేత

కథలాపూర్, ప్రభాతవార్త

మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన అందె స్వప్నకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ప్రభుత్వ విప్, ఎమె ్మల్యే ఆది శ్రీనివాస్



సహకారంతో రూ. 27వేలు మంజూరయ్యాయి. ఇట్టి చెక్కును గ్రామ శాఖ అధ్యక్షుడు గాజ శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచ్ బైర హేమలత-మల్లేశంలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లోక నర్సారెడ్డి, వంగ మహేష్, బోదాస్ నర్సయ్య, భూమారెడ్డి, కుంటరెడ్డి, వంశీ, కృష్ణ, శంకర్, రాజరెడ్డి, గంగారాం, కిషన్, హరికృష్ణ, రమణ, రాజం, రాజమల్లయ్య, అభి, నాయకులు, కార్యకర్తలు పాల్గొ్న్నారు




# సహకార సంఘంలో ఎరువుల తనిఖీ

## - ఎఓ చిందం శ్రీకాంత్

## - రైతులకు అందుబాటులో యూరియా

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘంలో



ముత్తారం ఎఓ చిందం శ్రీకాంత్ ఎరువులను మంగళవారం తనిఖీ చేశారు. సహకార సంఘంలో 40 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. యూరియా కావాల్సిన రైతులు సహకార సంఘంలో ఉన్న యూరియాను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట పిఎసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, సహకార సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

# కోర్టు ఆదేశాలతో కరెంట్ పునరుద్ధరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని పట్టణంలోని లక్ష్మినగర్ వ్యాపార కూడలీ విస్తరణ కోసం సింగరేణి క్వార్టర్లను ఖాళీ చేయించాలనే ఉద్దేశ్యంతో యాజమాన్యం కరెంట్ సరఫరాను నిలిప వేసిన విషయం విధితమే. అయితే అక్కడ నివసిస్తున్న కార్మిక కుటుంబాలకు మరో చోట క్వార్టర్లను కేటాయించినప్పటికీ కార్మికులు అక్కడి నుంచి వెళ్లకపోవడంతో సింగరేణి యాజమాన్యం ఈ చర్యకు పూనుకుంది. అయితే అక్కడ నివసించే కార్మిక కుటుంబాలకు తమకు ఇంకా గడువు కావాలని కోరినప్పటికీ యాజమాన్యం కరెంట్ సరఫరా నిలిపివేసింది. దీంతో కార్మిక కుటుంబాలు న్యాయస్థానం ఆశ్రయించడంతో కోర్టు కార్మిక కుటుంబాలకు తొలగించి విద్యుత్ సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని ఆదేశాలు జారీ చేయడంతో సింగరేణి అధికారులు తిరిగి కార్మిక కుటుంబాలకు విద్యుత్ పునరుద్ధరణ పనులు చేయించారు.

# వీధి కుక్కల స్వైర విహారం అరికట్టాలి

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త

పట్టణంతో పాటూ 24వ వార్డులో గుంపులు గుంపులుగా వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ చిన్నపిల్లలను ప్రజలకు భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, వీధి కుక్కలను అరికట్టాలని కోరుతూ కమీషనర్ బట్టు తిరుపతికి న్యాయవాది సుతారి శ్రీనివాస్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా వీధి కుక్కలకు రెబిస్ వ్యాధి సోకుతుందని, వ్యాధి సోకిన కుక్కలతో ప్రజలకు, జంతువులకు ప్రమాదం పొంచిఉందన్నారు.

## రామగుండం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

భారీ వర్షాల నేపథ్యంలో రామగుండం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని




రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సూచించారు. నియోజక వర్గంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని, అధికారులు కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. వర్షపు నీరు ఎక్కడా నిల్వకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## అమ్మ మాట అంగన్‌వాడీ బాట

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 42వ డివిజన్‌లో అమ్మ మాట అంగన్‌వాడీ బడి బాట కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్పొరేటర్ బాల



రాజ్‌కుమార్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు డివిజన్‌లో ర్యాలీ నిర్వహించి, ఇంటింటికి తిరుగుతూ పిల్లలను అంగన్‌వాడీ బడిలో చేర్పించాలని తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్ మాట్లాడుతూ అంగన్‌వాడీ బడిలో పిల్లలను చేర్పించి, ఇప్పుడే భవితకు పునాది వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఎస్.ఉమారాణి, పి.వాణి, సహాయకురాలు ఆర్.రాధా, జి.రాజేశ్వరీ, డివిజన్ సమైక్య అధ్యక్షురాలు హేమలత, ఆర్‌పి పద్మ, శ్రీకల, స్రవంతి, ఎఎన్‌ఎం స్వప్న తదితరులున్నారు.

## సేవా వొకేషన్‌లో కోర్సుల అప్లికేషన్ల మేళా

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను సేవా వొకేషన్‌లో కోర్సులైన టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం, బ్యూటీషియన్, కంప్యూటర్ కోర్సులకై ఆసక్తి, అర్హత గల సింగరేణి ఆర్జీ 2 ఏరియా పరిసర, ప్రభావిత గ్రామాల మహిళలు చేరుటకు సేవా సెంటర్‌లో ఈ నెల 20 శనివారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు స్లికేషన్ మేళా నిర్వహించి, అప్లికేషన్లను స్వీకరించడం జరుగుతుందని డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు వారి వారి సర్టిఫికేట్స్ జిరాక్స్, ఫొటోతో అదే రోజు సేవా సెంటర్‌లో ఇవ్వాలని, ఫ్యాకల్టీ వారు కూడా అప్లికేషన్‌లు ఇవ్వవచ్చని, ఇదే ఆఖరు ఛాన్స్‌గా భావించాలని, ఆగస్టు 01 గురువారం రోజున ఉదయం 10గంటలకు కమ్యూనిటీ హాల్ యైటింక్లయిన్‌కాలనీలో సేవా కోర్సులను ఏరియా జిఎం, సేవా ప్రెసిడెంట్‌ల చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలిపారు.



## విద్యార్థినులకు గోడ గడియారాల వితరణ

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



మండలంలోని భూపతిపూర్‌లో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గణిత ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న శైలజ తండ్రి గర్రెపల్లి రాంచందర్ జ్ఞాపకార్థం తల్లి గర్రెపల్లి లక్ష్మి చేతుల మీదుగా విద్యార్థులకు 9 మంది గోడ గడియారాలను అందించారు. విద్యార్థినుల అవసరాలకు గాను సేవా దృక్పథంతో ముందుకు వచ్చిన గర్రెపల్లి లక్ష్మిని, గణిత ఉపాధ్యాయురాలు శైలజను పాఠశాల బృందం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ స్వప్న, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమ, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

**- రామగుండం ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

ట్రాఫిక్ నియమ, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని



రామగుండం ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు హెచ్చరించారు. గోదావరిఖని బస్టాండ్ చౌరస్తా వద్ద ఆటో డ్రైవర్లకు, వాహనదారులకు రామగుండం ట్రాఫిక్ సిఐ రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫారం ధరించాలని, ఆటోలో ఎక్కే ప్రయాణికుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపవద్దని, మద్యం సేవించి ఆటోలు నడపరాదని, రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## రీజనల్ ల్యాబ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని రీజనల్ ల్యాబ్‌లో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంలు అధికారులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఉద్యోగుల సమస్యలపై అధికారులతో వారు చర్చించారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎఐటియుసి రీజనల్ ల్యాబ్ డిపార్ట్‌మెంట్ కార్యదర్శి దాతు సత్యనారాయణ, నాయకులు పోయిల రాజేష్ తదితరులున్నారు.



## సిపిఐ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సిపిఐ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పిలుపునిచ్చారు. సిపిఐ నగర కార్యవర్గ



సమావేశం స్థానిక భాస్కర్ రావు భవన్‌లో మాటేటి శంకర్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్ట్ పార్టీని బలోపేతం చేయడానికి సంస్థాగతంగా పార్టీ ఐడియాలజీని కార్యకర్తల్లో నింపడానికి కరీంనగర్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు ఈ నెల 25, 26 తేదీల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్నే పార్టీ అభ్యర్థులు ఇప్పటి నుంచే డివిజన్ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పోరాడుతూ డివిజన్‌లో పూర్తి కమిటీలు వేసి పార్టీని బలోపేతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు గోషిక మోహన్, కె.కనకరాజ్, తాళ్లపల్లి మల్లయ్య, ఆరెల్లి పోశం, మడికొండ ఓదెమ్మ, శనిగరపు చంద్రశేఖర్, తొడుపునూరి రమేష్, పడాల కనకరాజు, ఆశాల రమ, మార్కపురి సూర్య, రేణికుంట్ల ప్రీతం, సిరిసిల్ల మల్లేష్ ఉన్నారు.

## బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బందికి మొబైల్ నెంబర్ల కేటాయింపు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బ్లూకోల్ట్స్, పెట్రోకార్ డ్యూటీ చేస్తున్న సిబ్బందికి పర్మినెంట్ మొబైల్ నెంబర్లు ఉండాలనే ఉద్దేశ్యంతో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, పెద్దపల్లి డిసిపి చేతన ఆదేశాలతో గోదావరిఖని ఎసిపి మడత రమేష్ ప్రత్యేకంగా మొబైల్



నెంబర్స్‌ను కేటాయించారు. బిసి 1 9959822621, బిసి 2 9676942622, బిసి 3 9032942623, పెట్రోకార్ 6309242624 నెంబర్లను కేటాయించినట్లు, డ్యూటీలో ఏ సిబ్బంది ఉన్న ఈ ఫోన్‌నెంబర్స్ బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బందికి పర్మినెంట్‌గా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సిఐ ఇంద్రసేనా రెడ్డి, రవీందర్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి సన్మానం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

గత ఆరు సంవత్సరాలుగా రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఎలాంటి రిమార్కులు లేకుండా పై అధికారులు మన్ననలు పొందిన బదిలీపై వెళ్తున్న ఐదుగురు ట్రాఫిక్ పోలీస్ సిబ్బందిని రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో శాలువాలతో సత్కరించారు. బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ రాజేశం, కానిస్టేబుల్ సిసిఎస్ పెద్దపల్లికి వెళ్తున్న రాజమౌళి, గోదావరిఖని వన్‌టౌన్‌కు వెళ్తున్న లక్ష్మణ్, పెద్దపల్లి టాస్క్‌ఫోర్స్‌కు వెళ్తున్న సంపత్, ఎస్టీపీసీకి బదిలీ అయిన కానిస్టేబుల్ అశోక్‌లను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించి, వారి సేవలను కొనియాడారు.



# కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :** హైదరాబాద్ సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమావేశమయ్యారు. డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్న ఈ సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొన్నారు.

# అధికారం కోసం నిరుద్యోగులను వాడుకున్న రేవంత్ రెడ్డి

- గ్రంథాలయాలను దేవాలయాలుగా మార్చిన మాజీ సిఎం కెసిఆర్
- నేటి రేవంత్ రెడ్డి పాలనలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది
- మాజీ జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** అధికారం కోసం నిరుద్యోగులను రేవంత్ రెడ్డి వాడుకున్నారని, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులను నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గ్రంథాలయాలను ఒక దేవాలయాలుగా చేసిందని, పోటీ పరీక్షల కోసం సిద్ధమయ్యే అభ్యర్థులకు అన్ని వసతులు కల్పించిందని అన్నారు. కానీ ఈనాడు రేవంత్ రెడ్డి సర్కారు ఆ దిశగా అడుగులు వేయడం లేదని, గ్రంథాలయాల్లో నిరుద్యోగ యువకులు నిలబడి చదువుకోవాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, డీఎస్సీ, మెగా డీఎస్సీ పేరుతో దగా చేసి అధికారంలోకి వచ్చారని ఆయన అన్నారు. గ్రంథాలయాల దుస్థితిని కనీసం జిల్లా మంత్రి కూడా పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని, అధికారం, పదవుల కోసమే నిరుద్యోగులను వాడుకున్నారని ఆయన విమర్శించారు. రైతులను, మహిళలను, చదువుకునే విద్యార్థులను మోసం చేసిన చరిత్ర రేవంత్ రెడ్డి సర్కార్‌కే దక్కిందని అన్నారు. పిల్లల ఉద్యోగాల పేరుతో గెలిచిన ముఖ్యమంత్రి, మంత్రులు వారి కలలకు సాకారం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రజా పాలన పేరుకే అని, చేతల్లో మాత్రం ఏది ఉండదని, కాంగ్రెస్‌పార్టీ అంటేనే మోసం అని, ప్రతీ ఒక్కరూ దీన్ని గుర్తిస్తున్నారని ఆయన అన్నారు. జిల్లాకు చెందిన పాలకులకు దోపిడీపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదని, సిఎం పక్కనే ఉంటూ రాష్ట్రాన్ని పాలిస్తున్న మంథని ఎమ్మెల్యే నిరుద్యోగుల సమస్యలపై ఎందుకు స్పందించడం లేదని ఆయన అన్నారు.

# అధ్వాన్నంగా గుంపుల రహదారి



**ఓదెల, ప్రభాత వార్త:** నిత్యం వందలాది వాహనాలు ప్రయాణించే ఇందుర్తి - జమ్మికుంట రహదారి అత్యంత అధ్వాన స్థితికి చేరుకుంది. ప్రయాణికుల పాలిట నరకం చూపిస్తుంది. రోడ్డు మొత్తం గుంతలమయమై పోయింది. రోడ్డు పైన అనేక చోట్ల వర్షపు నీరు నిలిచి రోడ్డుపై ప్రయాణించే వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. వారి డ్రైవింగ్ నైపుణ్యానికి విషమ పరీక్ష పెడుతోంది. ఏ మాత్రం అజాగ్రత్తగా వాహనాన్ని నడిపినా పరలోక ప్రయాణానికి గ్యారంటీ వీసా లభిస్తుంది. సుల్తానాబాద్ జమ్మికుంట రహదారిలో ఒక భాగమైన ఈ రోడ్డు గుంపుల నుండి తనుగుల క్రాసింగ్ వరకు ప్రయాణికులకు చుక్కలు చూపెడుతుంది. నిత్యం ప్రజలు తమ అవసరాల కోసం ఆటోలలో అటు జమ్మికుంటకు ఇటు పక్క పొత్కపల్లి రైల్వే స్టేషన్‌కు ఈ రోడ్డు పై ప్రయాణిస్తారు. సుల్తానాబాద్, ఓదెల, శ్రీరాంపూర్, జమ్మికుంట, ఇల్లందకుంట మండలాల్లోని వివిధ గ్రామాల ప్రజలు తమ అవసరాల నిమిత్తం నిత్యం ఈ రోడ్డు పై ప్రయాణిస్తారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ రోడ్డు దారుణంగా దెబ్బతిని ప్రయాణాలు ప్రశ్నార్థకంగా మారాయి. అత్యవసరంగా ఆటోలలో ప్రయాణించాలంటే వీలు కావడం లేదు. కారులో ప్రయాణించాలంటే నరకమే మరి. గుంతల్లో ఇరుక్కుపోయి గమ్యం చేరుకుంటామో లేదో తెలియని అయోమయ పరిస్థితి నెలకొని ఉంది. ఈ రహదారి నిర్మాణం గత ప్రభుత్వ హయాంలోనే ప్రారంభమైనా ఇప్పటికి పూర్తి కాకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా నిర్మాణం పూర్తి కాకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన సమయంలో నాయకులు పోటీలు పడి పాలాభిషేకాలు జరుపుకున్న సందర్భాన్ని గుర్తు చేస్తూ వారిపై మండిపడుతున్నారు. రోడ్డు దుస్థితి పై నోరు మెదపని నాయకుల వైఖరిని తప్పు పడుతూ ఇప్పుడు ఏమైందని ప్రశ్నిస్తున్నారు. ఈ రోడ్డు పై నాయకులు తమ కారులను నడిపి ర్యాలీలు నిర్వహించాలని కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ చొరవ చూపి వెంటనే ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ప్రమాదకరంగా మారిన వంతెన

- శిథిలావస్థకు చేరిన నక్కలవాగు బ్రిడ్జి - వర్షాకాలంలో మరింత ప్రమాదం



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** శిథిలావస్థకు చేరుకున్న వంతెన ప్రమాదకరంగా మారింది. ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోక ముందు వంతెనకు మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి గ్రామ శివారులోని నక్కలవాగులో లెవెల్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. ఈ మార్గం ద్వారా నిత్యం జమ్మికుంట,గోదావరిఖని ఆర్టీసీ బస్సులతో పాటు వందలాది వాహనాలు కొనసాగుతాయి. వంతెన నిర్మించి ఏళ్ళు గడుస్తున్న మరమ్మతులు చేపట్టడం లేదు. వంతెనకు ఇరువైపులా రెయిలింగ్ లేకపోవడంతో వాహనాలు అదుపుతప్పి వాగులో పడిన సంఘటనలున్నాయి.

**పొంచి ఉన్న ప్రమాదం :** అప్పటి డిజైన్ ప్రకారం వంతెనను రాళ్లతో నిర్మాణం చేపట్టారు. గతంలో వరద ఉధృతికి వంతెన అడుగు భాగంలో బండరాళ్లు ఊడిపోయి ప్రమాదకరంగా మారింది. దీంతో వంతెన కుంగిపోయే ప్రమాదం పొంచి ఉంది. వంతెన ఎత్తు లేక పోవడంతో భారీ వర్షాలు కురిసినప్పుడు పై భాగం నుండి వరద ప్రవాహం ప్రవహించినప్పుడు వాహనదారులు రాకపోకలు కొనసాగించడానికి ఇబ్బందిగా మారింది.





**రానున్న వర్షాకాలంలో ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలి**
**- గోనే శ్యామ్ మొట్లపల్లి మాజీ సర్పంచ్**

నక్కల వాగు వంతెన శిథిలావస్థకు చేరుకుంది. ఈ వంతెనపై నుంచి ప్రయాణించేందుకు వాహనదారులు భయపడుతున్నారు. చాలా ఏళ్ల క్రితం నిర్మించిన వంతెన ప్రమాదకరంగా మారింది. అధికారులు స్పందించి ఎలాంటి ప్రమాదం జరగకముందే నూతన వంతె నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలి మరింత ప్రమాదం పొంచి ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేసుకున్నారు. ఇప్పటికైనా సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి నూతన వంతెన నిర్మాంచాలని ప్రజలు కోరుతున్నారు.

# అల్ఫోర్స్‌లో ఘనంగా డాజిల్ డే ఉత్సవాలు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ భగత్‌నగర్‌లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో మంగళవారం ప్రపంచ డాజిల్ డే ఉత్సవాలకు ముఖ్య అతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై, మాట్లాడుతూ.. విద్యార్థులకు ప్రాథమిక విద్య చాలా విశిష్టమైనదని, దాని ప్రభావం విద్యార్థులపై చాలా గొప్పగా, ఫలదాయకంగా ఉంటుందని తెలిపారు. దీని ద్వారా ప్రతి ఒక్కరు వారి గ్రహించే శక్తిని పెంపొందించుకోవడమే కాకుండా సమతుల్యానికి తగిన చర్యలు తీసుకుకుంటారని డాజిల్ డే ద్వారా ప్రతిఒక్కరు ఏ విధంగా ఉషారుగా ఉంటారో తెలుసుకోవడమే కాకుండా వివిధ కార్యకలాపాలకు నిర్వర్తించే విధివిధానాలను కూడా తెలుసుకుంటారని చెప్పారు. డాజిల్ డేకు పాఠశాలలో చాలా విశిష్టత ఉందని, దీని ద్వారా జీవితాన్ని చాలా గొప్పగా మల్చుకోవచ్చని చెప్పారు. ప్రత్యేకంగా పాఠశాలలోని తరగతి గదులను చాలా ఆకర్షనీయంగా అలంకరించి విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని పెంపొందించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు చాలా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పారమిత టెడ్-ఎడ్ క్లబ్ విద్యార్థినికి
# టెక్ నెక్స్ట్ అమెరికా ఆహ్వానం



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ నగరంలోని పారమిత టెడ్-ఎడ్ క్లబ్‌కు చెందిన విద్యార్థిని కన్నం వర్షిణికి అక్టోబర్ 22 నుండి 24 వరకు అమెరికాలోని అట్లాంటాలో జరగబోయే టెడ్-నెక్స్ట్ సమావేశంలో అతిధిగా పాల్గొనేందుకు ఆహ్వానం అందిందని టెడ్-క్లబ్ ఎడ్యుకేటర్ కె.హన్మంతరావు తెలిపారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా వేలాదిమంది విద్యార్థుల నుండి పోటీని ఎదుర్కొని సమావేశానికి ఎంపికైన అతికొద్ది మందిలో పారమిత టెడ్-ఎడ్ క్లబ్ ఉండడం, పారమిత టెడ్-ఎడ్ క్లబ్ అమెరికా సమావేశానికి భారతదేశం తరఫున ప్రాతినిధ్యం వహించడం చాలా గర్వంగా ఉందని తెలిపారు. పూర్తి ఉపకార వేతనంతో అమెరికాకు ఆహ్వానింపబడిన విద్యార్థిని వర్షిణిని చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల డైరెక్టర్స్ రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, వియుఎం ప్రసాద్, రాకేశ్, వినోద్ రావు, రమణ, హన్మంతరావు, ప్రిన్సిపాల్ బాలాజీ, ప్రశాంత్, కవితాప్రసాద్, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, విద్యార్థిని తల్లిదండ్రులు కన్నం రమేష్, కళా ప్రపూర్ణ జ్యోతి, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు అభినందించారు.

## అద్విత ఇంటర్నేషనల్ స్కూల్‌కు
# కేంబ్రిడ్ ఐజిసిఎస్ఈ ఆమోదిత గుర్తింపు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ భగత్ నగర్‌లో 10 సంవత్సరాలుగా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యా సేవలందిస్తున్న అద్విత ఇంటర్నేషనల్ స్కూల్‌కు కేం బ్రిడ్ ఐజిసిఎస్ఈ ఆమోదిత అఫ్లియేషన్ లభించింది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని అద్విత ఇంటర్నేషనల్ పాఠశాల చైర్మన్ సొగాని కొమురయ్య మాట్లాడుతూ.. గత ఆరు సంవత్సరాల నుండి సంబంధిత అధికారులు పాఠశాలలోని మౌలిక వసతులు, విద్యా కల్పన, విద్యార్థుల ప్రగతి, ఇద్యార్థులు, తల్లిదండ్రులతో ఇంటర్వ్యూలు వివిధ పద్ధతుల్లో అసెస్ చేసి పాఠశాలకు గుర్తింపును అందించారని, ప్రస్తుత సమాజంలో విద్య అనేది ఒక ప్రాంతం, రాష్ట్రం, దేశాంతరాలను దాటి ప్రపంచ స్థాయి ప్రమాణాలను అందుకున్నదని సీబీఎస్ఈ, ఐసిఎస్ఈలతో పాటు వివిధ దేశాల విద్యార్థులతో పోటీపడేలా ఐజిసిఎస్ఈ కరికులం తోడ్పడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్‌తో పాటు పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ సొగాని అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.



## దోపిడికి పాల్పడ్డ వ్యక్తుల సమాచారం అందించాలి

### -- మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్

మల్యాల, ప్రభాత వార్త:

కొండగట్టులోని ఇండియన్ పెట్రోల్ బంక్ దగ్గర బలవంతపూర్ క్వారీలకు వెళ్ళేదారిలో ఈనెల 9న లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన స్వామి అనే వ్యక్తి





ఒంటరిగా ఆగి ఉండడాన్ని చూసి గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు కట్టేలతో కొట్టి అతని వద్ద గల బంగారం, వెండి, డబ్బులు తీసుకోని వెళ్ళినట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు మల్యాల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని, బాధితుడు తెలిపిన ఆనవాళ్ళ ప్రకారం నేరానికి పాల్పడిన వ్యక్తులను గుర్తించగలరని, బాధితుడు తెలిపిన ఆనవాళ్ళ ప్రకారం ఇద్దరు వ్యక్తులు కనిపిస్తే వారిని గుర్తు పట్టిన వారు వెంటనే మల్యాల పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చే వ్యక్తుల పేర్లను గోప్యంగా ఉంచుతామని, వీరి ఆచూకీ, వివరాలు తెలిసిన వ్యక్తులు మల్యాల ఎస్ఐ సెల్ నెంబర్ 8712656830, సిఐ సెల్ నెంబర్ 8712656818 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ నరేష్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు.

## భారీ వర్షానికి శిథిలావస్థకు చేరుకున్న కల్వర్టు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం నుండి సర్వాపూర్ కు వెళ్ళే దారిలోని కల్వర్టు సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పూర్తిగా దెబ్బతింది. ఎన్నో ఏళ్ళుగా కల్వర్టు శిథిలావస్థకు చేరుకోగా ఎటువంటి మరమ్మత్తు పనులు



చేపట్టకుండా పోవడంతో ఎన్నోసార్లు సర్వపూర్, బలవంతపూర్ గ్రామాలకు చెందిన ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం లేకుండా పోయింది. గతంలో ఇదే మార్గంలో వెళ్ళే మండల స్థాయి పదవులు కొనసాగిన ప్రజా ప్రతినిధులు కూడా పట్టించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. వాహనదారులు ఎన్నో అవస్థలు పడుతున్నప్పటికి గత ప్రభుత్వం పట్టించుకోలేదు. కాగా ఈ కల్వర్టు దారిలో పడిన గుంతలు స్థానికులు తాత్కాలిక మరమ్మత్తు చేసుకోని రాకపోకలు నిర్వహించినప్పటికి భారీ వర్షం వల్ల పూర్తిగా కల్వర్టు దెబ్బతినడంతో ఈ మార్గం వెళ్ళే వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అర్ అండ్ బి అధికారులు కూడా దీనిపై స్పందించలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఈ కల్వర్టును మరమ్మత్తు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సుడా చైర్మన్ నరేంధర్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నివాసంలో నూతనంగా సుడ చైర్మన్‌గా నియమితులు అయి బాధ్యతలు చేపట్టిన కోమటిరెడ్డి నరేంధర్‌రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.



## ఏఎస్ఐ నీ సన్మానిస్తున్న నాయకులు

### - బదిలీపై వెళుతున్న ఏఎస్ఐ కి ఘన సన్మానం

జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి ఏఎస్ఐ శ్రీనివాసరావు గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహించి ఇటీవలే బదిలీపై రామగుండం ట్రాఫిక్ కు బదిలీపై వెళ్తున్న



ఏఎస్ఐ ని జూలపల్లి ఎస్సై ఎన్.శ్రీధర్ ఘనంగా సన్మానించారు. వారితో పాటుగా జూలపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్,అమరగాని సాయిగౌడ్,నేరువాట్ల మహేందర్,మాతంగి చిరంజీవి,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

మండలంలోని పోరండ్ల గ్రామంలో డెంగ్యూ వ్యాధిపై జిల్లా ఉప



వైద్యాధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం డెంగ్యూ వ్యాధిపై ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో సోమవారం డెంగ్యూ పాజిటివ్ కేసు నమోదు కాగా మంగళవారం వైద్య శిబిరాన్ని నిర్వహించి వైద్య పరీక్షలను నిర్వహించామని తెలిపారు.ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిల్వ ఉంచుకోవద్దని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు గ్రామ ప్రజలు ఉన్నారు.

## మొక్కలు నాటడంతో పాటు వాటిని పరిరక్షించాలి

### ఎస్ఈ సత్యనారాయణ

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

మొక్కలు నాటడంతో పాటువాటిని పరిరక్షించాలని విద్యుత్ శాఖ ఎస్ఈ సత్యనారాయణ అన్నారు.జగిత్యాల సబ్ డివిజన్ కార్యాలయంలో మంగళవారం జిల్లా విద్యుత్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఎస్ఈ సత్యనారాయణ డిఈ టెక్నికల్‌లు గంగారాం డిఈ రాజిరెడ్డిలు మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో ఎఎవో భూమయ్య,ఎడిఈలు జవహార్‌నాయక్,హరీష్,వరుణ్ ఎఈలు అశోక్‌రెడ్డి,సంతోష్‌కుమార్,సుందర్, అధికారులు,రాంజీ బాలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా చేపూరి నాగరాజు

మేడిపల్లి, ప్రభాతవార్త

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండలాధ్యక్షుడు ఏనుగు రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని



ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా చేపూరి నాగరాజు, మండల కార్యదర్శిగా పుప్పాల శ్రీధర్, అధికార ప్రతినిధిగా చొప్పరి ఎర్రన్నలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మార్గం నర్సారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు మాదం వినోద్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు లాజర్, యూత్ అధ్యక్షుడు సాయిని గంగారెడ్డి, నాయకులు లచ్చానాయక్, జిల్లా రమేష్, ఉరుమడ్ల నర్సయ్య, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, కుంట నారాయణరెడ్డి, మామిడి తిరుపతిరెడ్డి, గంగాధర్, సురేందర్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండి వైద్యులు సలహాలు తీసుకోవాలి

### - వైద్యాధికారి నిస్సిక్రిష్టియానా

ఎలిగేడు,ప్రభాతవార్త :

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండి జ్వరంతో బాధపడుతున్నట్లయితే వెంటనే వైద్యుల సంప్రదించాలని ఎలిగేడు వైద్యాధికారి నిస్సిక్రిష్టియానా అన్నారు.మంగళవారం ఎలిగేడు మండలం



ముప్పిరితోట,సుల్తాన్‌పూర్ గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత శానిటేషన్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటింటా ఫీవర్ సర్వే చేయించి రెండు గ్రామాల్లో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి మందులను పంపిణీ చేశారు. ప్రజలు ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ మురుకు నీరు నిల్వలేకుండా చూసుకోవాలన్నారు. మురికి నీరు వల్ల దోమలు అభివృద్ధి చెంది కొట్టడం ద్వారా ప్రానంతకమైన డెంగ్యూ ఫీవర్ వచ్చి అవకాశాలు ఉంటాయన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు నాగమణి లక్ష్మీనారాయణ,ఏఎన్ఎంలు దేవేంద్ర లత,ఎంఎల్ హెచ్‌పి వినయ్,అంగన్వాడీ కార్యకర్తలు,గ్రామపంచాయతీ సిబ్బంది ఆశాలు పాల్గొన్నారు.

## ముప్పిరితోటలో అమ్మ మాట అంగన్‌వాడీ బాట

ఎలిగేడు,ప్రభాతవార్త :

మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పిస్తే ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తారాన్నరు. మంగళశారం ఎలిగేడు మండలం ముప్పిరితోట అంగన్వాడీ కేంద్రాల్లో అమ్మబాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రీ స్కూల్ విద్యతో పసిపిల్లలు సంపూర్ణ అభివృద్ధి చెందుతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నిస్సిక్రిష్టియానా,హెల్త్ సూపర్వైజర్లు నాగమణి,లక్ష్మీనారాయణ,ఏఎన్ఎంలు దేవేంద్ర,లత,అంగన్వాడీ కార్యకర్తలు పుష్పలత,పద్మ,ఆశలు పాల్గొన్నారు.

